Bhavani Publication Trust

https://prajatheerpudaily.com

ప్రజాతీర్పు

The people's Vcrdict

తెలుగు జాతీయ దినపత్రిక

కావలెను

ప్రజాతీర్పు

The people's Vcrdict

తెలుగు జాతీయ దినపత్రిక

The Largest Circulated Telugu Fortnightly

సామాజిక, రాజకీయాలపై అవగాహన ఉన్న ఉత్సహవంతులైన యువకులు జర్నలిస్టులుగా ఎదిగే గొప్ప సదావకాశం..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపు పొందిన ప్రజాతీర్పు దినపత్రికలో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు, కంట్రిబ్యూటర్లు, అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్లు, సర్కూలేషన్ ఇన్‌చార్జిలు కావలెను

వెంటనే కావలెను

• బ్యూరో ఇన్‌చార్జిలు • స్టాఫ్ రిపోర్టర్లు
ఆర్సి ఇన్‌చార్జిలు • మండల రిపోర్టర్లు

అనుభవం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
ఆసక్తి ఉన్న వారు మీ పూర్తి బయోడేటా ఈ వాట్సాప్ నంబర్‌కు పంపగలరు
8309979541, 9885353018, 9494659622

సంపుటి : 26 | సంచిక : 340 | హైదరాబాద్ | మంగళవారం 27 అక్టోబరు 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOR



ఎమ్మెల్యేగా రిజైన్ చేసి

పార్టీ మారితే తప్పేంది?

- అది రాజకీయ ప్రక్రియలో భాగమే
- తేల్చిచెప్పిన సుప్రీంకోర్టు ధర్మాసనం
- రాజీనామా, అనర్హత వేటు అంశాలు వేర్వేరు
- రిజైన్ చేసి మంత్రి కావడం కూడా సాధారణమే
- తమిళనాడు కేసులో సీజేఐ బెంచ్ కీలక తీర్పు
- సీబీఐ విచారణ జరిపించాలన్న పిటిషన్ కొట్టివేత

న్యూఢిల్లీ, అక్టోబర్ 26 (ప్రజాతీర్పు)

ఒక పార్టీ తరఫు న ఎమ్మెల్యేగా గెలిచి, ఆ పదవికి రాజీనామా చేశాక వేరే పార్టీలో చేరడంలో ఎలాంటి తప్పులేదని.. అదంతా రాజకీయ ప్రక్రియ లో భాగమేనని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. రాజీనామాకు, అనర్హత వేటుకు ముడిపెట్ట డం సరికాదని.. ఆ రెండు అంశాలు వేర్వేరు అని స్పష్టం చేసింది. అనర్హత వేటు పిటిషన్లు పెండింగ్‌లో ఉండగా.. రాజీనామాలను

-2వ పేజీలో



రామ్‌లీలా ర్యాలీకి

10 లక్షల మంది

- రాష్ట్రాల విభాగాలకు లక్ష్యాలను నిర్దేశించిన కాంగ్రెస్ అధిష్టానం
- ర్యాలీని వాయిదా వేయాలన్న వ్యాపారుల విజ్ఞప్తికి నో చెప్పిన రాహుల్

న్యూఢిల్లీ, అక్టోబర్ 26 (ప్రజాతీర్పు)

ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్), ఓట్ల చోరీ ఆరోపణలపై కేంద్ర ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో చేపట్టిన చలో ఢిల్లీ నిరసనకు కాంగ్రెస్ భారీగా ఏర్పాట్లు చేస్తోంది. కనీసం 10 లక్షల మందిని సమీకరించాలని, 'ఓటు చోరీ'కి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు చేపట్టిన అతిపెద్ద నిరసన కార్యక్రమంగా దీనిని నిలపాలని కాంగ్రెస్ నాయకత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా పార్టీ అన్ని రాష్ట్రాల యూనిట్లకు, అనుబంధ విభాగాలకు స్పష్టమైన భారీ

-2వ పేజీలో

కాంగ్రెస్, బీజేపీకి చెక్

ఒకేసారి ఇద్దరిని కొట్టే యత్నం.. కజ్రీవాల్ తో కలిసి థర్డ్ ఫ్రంట్.. కార్యాచరణలో కేసీఆర్



(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

జాతీయ రాజకీయాల వైపు ఆలోచన చేస్తున్నారు. ఈ మేరకు ఆయన తనయుడు కేటీఆర్ స్పష్టత ఇచ్చారు. జాతీయ రాజకీ యాల్లో అత్యంత క్రియాశీలక పాత్ర పోషించబోతున్నారని వెల్లడించారు. ఇందు కోసం బీజేపీ, కాంగ్రెస్ కు దూరంగా ఉన్న పార్టీలతో కలిసి కొత్త ఫ్రంట్ ఏర్పాటు పైన అంచనాలు పొలిటికల్ సర్కిల్స్ లో మొదలయ్యాయి. వైసీపీ అధినేత జగన్ ను ఆహ్వానిస్తారనే చర్చ వినిపిస్తోంది. దీంతో.. కేసీఆర్- జగన్ నిర్ణయాల పైన ఆసక్తి నెలకొంది.

పామ్ హౌస్ కే పరిమితం అయ్యారని ఇంత కాలం కాంగ్రెస్, బీ జే పీ విమర్శించినా పట్టించుకోని మాజీ సీఎం కేసీఆర్.. ఆ రెండు పార్టీ లకు దిమ్మ తిరిగే షాక్ ఇచ్చే పనిలో ఉన్నారు. రాష్ట్రం లోనే కాకుండా జాతీయ స్థాయిలో హస్తం, కమలానికి చెక్ పెట్టేందుకు సిద్ధం అయ్యారు. ఈ మేరకు మాజీ సీఎం కేసీఆర్ కీలక నిర్ణయాల దిశగా అడుగులు వేస్తున్నారు.

ఇండి కూటమి.. బీజేపీ లేకుండా కొత్త ఫ్రంట్ ఫలించేనా..

జాతీయ స్థాయిలో గతంలో కేసీఆర్ చేసిన ప్రయత్నాల వేళ కేజ్రీవాల్, నవీన్ పట్నాయక్ నుంచి మద్దతు లభించింది. ఇక.. ఇప్పుడు డీఎంకే అధినేత స్టాలిన్ సైతం కాంగ్రెస్ కూటమి నుంచి దూరం అయ్యారు. ఈ ముగ్గురు నేతలతో కలిసి కేసీఆర్ ముందుకు సాగే అవకాశం ఉందని గులాబీ పార్టీ నేతలు చెబుతున్నారు. అదే విధంగా వైసీపీ అధినేత జగన్ సైతం తటస్థ వైఖరితో ఉన్నారు. అటు బీజేపీ.. ఇటు కాంగ్రెస్ కు దూరంగా ఉంటున్నారు. టీడీపీ, జనసేన ఎన్డీఏ కూటమిలో ఉన్న కారణంగా జగన్ సైతం తమ ఫ్రంట్ వైపు అడుగులు వేసే అవకాశం ఉంటుందని.. జగన్ తో కేసీఆర్ కు ఉన్న సాన్నిహిత్యం సైతం ఇక్కడ ప్రభావం చూపుతుందని బీఆర్ఎస్ నేతలు తమ అంతర్గత చర్చల్లో విశ్లేషిస్తున్నారు. ఇక.. ఇండియా కూటమి.. బీజేపీతో విభేదించే పార్టీలను కేసీఆర్ కలుస్తారని చెబుతున్నారు. అయితే.. తెలంగాణ, ఏపీలో కేసీఆర్- జగన్ వచ్చే ఎన్నికల్లో అధికారం కోసం శ్రమించాల్సిన పరిస్థితులు ఉన్నాయి. ఈ సమయంలో కేసీఆర్ జాతీయ రాజకీయాల వైపు ఎంత వరకు ఫోకస్ చేస్తారు.. పరిస్థితులు కలిసి వస్తాయా.. సమీకరణాలు ఏ విధంగా మారుతాయనేది ఇప్పుడు ఆసక్తిగా మారుతోంది.



సిరిసిల్లలో శ్రీవారి రథోత్సవం

- హాజరైన విప్ ఆది శ్రీనివాస్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 26 (ప్రజాతీర్పు)

సిరిసిల్లలో శ్రీ శాల లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన స్వామివారి రథోత్సవ మహోత్సవంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ , బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్వా ల్గొన్నారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి కేటీఆర్ అత్యవసర వైద్య పరికరాలను అందజేశారు.

వెంకన్న సేవలో కేటీఆర్

గోవింద నామస్మరణ, వేద పండితుల మంత్రోచ్చారణలు, భక్తుల(ఎవజశేవవం) కోలాహలం నడుమ రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. గంభీరావుపేట మండలం లింగన్నపేటలో కొలువుదీరిన వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు నేత్రపర్వంగా కొనసాగుతున్నాయి. ఏడు రోజుల బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన శ్రీవారి గరు డసేవ భక్తజన సందోహం మధ్య వైభవోపేతంగా సాగింది. గరుడ వాహనంపై విహరిస్తున్న శ్రీవారిని దర్శించుకునేందుకు

-2వ పేజీలో

తుమ్మిడిహెట్టిపై పునఃపరిశీలన!

- ముంబైలో ఫడ్నవీస్‌తో సీఎం నేతృత్వంలోని తెలంగాణ బృందం భేటీ..
- గిరిజనులు, ఆదివాసీల జీవితాల్లో వెలుగులు నింపాల్సిన అవసరం ఉందన్న రేవంత్
- మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే భూములకు పరిహారం చెల్లించేందుకు సిద్ధమని ప్రకటన
- ఇన్వెస్ట్ తెలంగాణ సదస్సుకు ఫడ్నవీస్‌కు ఆహ్వానం

హైదరాబాద్, అక్టోబర్ 26 (ప్రజాతీర్పు)

తెలంగాణ, మహారాష్ట్రల పరస్పర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రెండు రాష్ట్రాల సరిహద్దులో ప్రాణహిత నదిపై 152 మీటర్ల ఎత్తుతో తుమ్మిడిహెట్టి బరాజ్ నిర్మాణానికి సహకరించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి చేసిన విజ్ఞప్తిపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సానుకూలంగా స్పందించారు. తుమ్మిడిహెట్టి బరాజ్ ఎత్తును పెంచాలన్న తెలంగాణ అభ్యర్థనను మరోసారి పరిశీలించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అయితే తుది నిర్ణయానికి వచ్చే

-2వ పేజీలో



రాత్రి వెలుగుతో వృద్ధి అంచనా!

- ఉపగ్రహ చిత్రాలు, గూగుల్ సెర్చ్ ట్రెండ్స్ ఎంతో ఉపయుక్తం
- రాష్ట్రాల ఆర్థిక వృద్ధి అంచనాల్లో సరికొత్త విధానం
- రాత్రి వేళ వెలుగుల తీవ్రతకు, రాష్ట్రాల వృద్ధికి మధ్య బలమైన అనుసంధానం
- రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బులెటిన్‌లో అధ్యయనం వివరాలు

హైదరాబాద్, అక్టోబర్ 26 (ప్రజాతీర్పు)



రాష్ట్రాల త్రైమాసిక ఆర్థిక వృద్ధి రేటును అత్యంత కచ్చితత్వంతో ముందే అంచనా వేయడానికి రాత్రి వేళల్లో భూమిపైనున్న లైట్ల వెలుగులకు సంబంధించిన ఉపగ్రహ చిత్రాలు, గూగుల్ సెర్చ్ ట్రెండ్స్ ఎంతగానో ఉపయోగపడతాయని ఓ అధ్యయనంలో తేలింది. ఈ సరికొత్త సాంకేతిక నమూనా ద్వారా ఆర్థిక వృద్ధి అంచనాల్లో దొర్లే పొరపాట్లును గరిష్టంగా 62 శాతం వరకు తగ్గించవచ్చు. గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల ఆర్థిక గణాంకాలను ప్రాతిపదికుగా తీసుకుని చేసిన పరిశోధనలో రాత్రి వేళ వెలుగుల తీవ్రతకు, రాష్ట్రాల వృద్ధికి మధ్య బలమైన అనుసంధానం ఉన్నట్లు స్పష్టమైంది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) తాజా నెలవారీ బులెటిన్‌లో ఈ అధ్యయనం ప్రచురితమైంది. ప్రస్తుతం దేశంలో రాష్ట్రాల వారీగా అధికారిక స్థూల విలువ జోడింపు (జీఎస్‌వీఏ) గణాంకాలు ఏడాదికి ఒకసారి మాత్రమే విడుదలవుతున్నాయి. పైగా ఈ వివరాలు వెల్లడి కావడానికి 12--18 నెలల సుదీర్ఘ సమయం పడుతోంది. దీనివల్ల ప్రస్తుత ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా తక్షణ నిర్ణయాలు తీసుకోవడం ప్రభుత్వాలకు సవాలుగా మారుతోంది. ఈ కాలయాపనను అధిగమిం చడానికి ఆర్‌బీఐ సిబ్బంది ఒక ప్రత్యేక అధ్యయనాన్ని నిర్వహించారు. అంతరిక్ష సాంకేతికతను, ప్రజల డిజిటల్ అలవాట్లను కలపడం ద్వారా

-2వ పేజీలో



2న రానున్న అమిత్‌షా

- లోక్‌తంత్ర బచావో-అరాచకత హఠావో పేరుతో భారీ పాదయాత్ర
- మోదీ తండ్రిపై ఖర్గేది అభ్యంతరకర భాష
- రాష్ట్రంలో తీవ్రమైన కరువు, తాగునీటి ఎద్దడి పరిస్థితులను గాలికి వదిలేసి సీఎం ఢిల్లీ పర్యటనలా?
- సీఎం రేవంత్ రెడ్డికి బీజేపీ రాష్ట్ర చీఫ్ రాంచందర్ రావు సవాల్

హైదరాబాద్, అక్టోబర్ 26 (ప్రజాతీర్పు)

ప్రజా సమస్యలను పక్కనపెట్టి సమాజంలో, దేశంలో అరాచకాన్ని సృష్టించేందుకు కాంగ్రెస యత్నిస్తోందని, ఈ అరాచక వైఖరిని ఎండగట్టేందుకు 'లోక్‌తంత్ర బచావో -సేవ్ డెమోక్రసీ', 'అరాచకత హఠావో -రిమూవ్ అనార్కీ' నినాదాలతో నవంబర్ 2వ తేదీన బీజేపీ ఆధ్వర్యంలో వేలాది మందితో భారీ పాదయాత్రను హైదరాబాద్‌లో నిర్వహించనున్నట్లు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్‌రావు తెలిపారు.మ్యాప్‌లు చూడండి ఈ పాదయాత్రలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్వయంగా పాల్గొని తమతో నడుస్తారని ఆయన వెల్లడించారు. దేశ రాజకీయాల్లో ఎన్నికల వేళ ప్రజలను అసత్యాలతో నమ్మించలేక, నిరాశానిస్పృహలతో దేశ ప్రధాని మోదీ తల్లి తండ్రులపై కాంగ్రెస్ పార్టీ నాయకులు వాడుతున్న అనుచిత భాష, దిగజారుడు పదజాలం ఆ పార్టీ దౌర్భాగ్యకరమైన స్థితికి అద్దం పడుతోందని మండిపడ్డారు. సోమవారం బీజేపీ రాష్ట్ర కార్యాల యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పాట్నా సభలో ప్రధాని తండ్రిని ఉద్దేశించి అవమానకరమైన వ్యాఖ్యలు చేయడం అత్యంత హేయమని, దీనిని

-2వ పేజీలో

రాత్రి వెలుగుతో వృద్ధి అంచనా!

(మొదటి పేజీ తరువాయి)

సరికొత్త ఆర్థిక సూచికను రూపొందించారు. ఏదైనా ఒక వస్తువు లేదా సేవను తయారు చేసేటప్పుడు, ముడిపదార్థాల ఖర్చును తీసివేసిన తర్వాత ఆ వస్తువుకు ఎంత అదనపు విలువ జతకూరిందో చెప్పేదే స్థూల విలువ జోడింపు (జీవీఏ). ఒక నిర్దిష్ట ఆర్థిక సంవత్సరంలో ఒక రాష్ట్రంలో అన్ని రంగాలు కలిసి ఉత్పత్తి చేసిన మొత్తం వస్తు సేవలకు సంబంధించిన అదనపు విలువనే జీఎస్‌వీఏ.

సాంకేతికత పనిచేస్తుందిలా..

ఈ పరిశోధన కోసం నాసాకు చెందిన 'బ్లాక్ మార్బుల్' ఉపగ్రహం అందించే రాత్రివేళ వెలుగుల సమాచారాన్ని పరిశోధకులు విశ్లేషించారు. నగరాలు, పారిశ్రామిక వాడలు, కీలక ప్రాంతాలలో రాత్రి వేళల్లో వెలుగుల తీవ్రత పెరిగితే అక్కడ ఆర్థిక కార్యకలాపాలు ముమ్మరంగా సాగుతున్నట్లు లెక్క. దీనికి అదనంగా ప్రజలు ఇంటర్నెట్‌లో శోధించే గూగుల్ ట్రెండ్స్ డేటాను కూడా జోడించారు. ప్రజల తక్షణ అముసురాలను, మార్కెట్ డిమాండ్‌ను ప్రతిబింబించే ఉద్యోగాలు, విద్య, రియల్ ఎస్టేట్, షాపింగ్, ఆర్థిక రంగాలు, ప్రయాణాలు, వాహన కొనుగోళ్లు వంటి 25 విభిన్న రంగాలకు సంబంధించిన శోధనలను (సెర్చ్) పరిశీలించారు.

అంచనాల్లో పెరిగిన కచ్చితత్వం..

సాధారణంగా ప్రభుత్వాలు పాత గణాంకాలు, ట్యాక్స్ వసూళ్లు, పాత సర్వేల ఆధారంగా ఒక రాష్ట్రం ఎంత వృద్ధి చెందిందో అంచనా వేస్తాయి. కానీ ఆ పాత పద్ధతి కంటే ఈ కొత్త హైబ్రిడ్ పద్ధతి ఎంతో కచ్చితమైన ఫలితాలను ఇచ్చింది. రాష్ట్రాల వారీగా అంచనా లోపాలను గమనిస్తే గుజరాత్‌లో అత్యధికంగా 62 శాతం, కర్ణాటకలో 54 శాతం, మహారాష్ట్రలో 38 శాతం మేర తప్పులు తగ్గాయి. అయితే ఈ నివేదికను తమ సిబ్బంది రూపొందించారని, ఇందులోని అంశాలు కేవలం రచయితల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమేనని ఆర్‌బీఐ వెల్లడించింది. దీనిని ఆర్‌బీఐ అధికారిక నివేదిక, అభిప్రాయంగా పరిగణించరాదని బులెటిన్ స్పష్టం చేసింది.

సకాలంలో సరైన వ్యూహాలు..

ఆర్థిక వ్యవస్థలో వస్తున్న విస్తృత మార్పులను ఉపగ్రహ ఆధారిత వెలుగులు ముందే పసిగట్టగలవని, గూగుల్ ట్రెండ్స్ దానికి మరింత బలాన్ని చేకూరుస్తాయని ఈ అధ్యయనం నిరూపించింది. పాత వృద్ధి గణాంకాలతో పాటు ఈ రియల్ టైమ్ డిజిటల్ సూచికలను కలపడం ద్వారా ప్రస్తుత త్రైమాసిక ఆర్థిక వృద్ధిని అత్యంత కచ్చితత్వంతో ముందే అంచనా వేయడానికి వీలవుతుంది. దీనివల్ల విధాన నిర్ణేతలు సకాలంలో, సరైన ఆర్థిక వ్యూహాలను రూపొందించుకోవడానికి మార్గం సుగమం కానుంది. కరోనా మహమ్మారి వల్ల ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్న కాలానికి సంబంధించిన త్రైమాసికాలను మినహాయించినప్పటికీ, ఈ నమూనా ఫలితాలు అత్యంత స్థిరంగా, నమ్మదగినవిగా ఉన్నాయని నివేదిక స్పష్టం చేసింది.

వాస్తవాలకు అద్దం పడుతుంది..

రాత్రి వెలుగులు ఆర్థిక అభివృద్ధికి అద్దం పడతాయి. రాజకీయ నాయకులకు మింగుడు పడని అంశమే అయినప్పటికీ వృద్ధి గణాంకాలు దాపరికం లేకుండా వాస్తవాన్ని వాస్తవంగా చెప్పడానికి శాటిలైట్ చిత్రాలు, గూగుల్ సెర్చ్ డేటాతో కూడిన ఈ రియల్ టైమ్ ఆర్థిక సూచిక దోహదం చేస్తుంది. విదేశీ ఇన్వెస్టర్లు వివిధ దేశాల్లో పెట్టుబడి చేయడానికి వాస్తవ గణాంకాలే ప్రామాణికత.

2న రానున్న అమిత్‌షా

(మొదటి పేజీ తరువాయి)

బీజేపీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు.ఒక సామాన్య చాయ్‌వాలా దేశానికి ప్రధానమంత్రి కావడాన్ని జీర్ణించుకోలేక, పన్నెండున్నర సంవత్సరాలుగా అధికారానికి దూరమై అధికారం కోసం తహతహలాడుతూ కాంగ్రెస్ నాయకులు నైతిక విలువలను పూర్తిగా విస్మరిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ అహంకారపూరిత వైఖరికి నిరసనగా హైదరాబాద్ సహా తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాల్లో కాంగ్రె స్ పార్టీ దిష్టిబొమ్మల దహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు.మ్యాప్‌లు చూడండి

రాహుల్‌ను ప్రసన్నం చేసుకునేందుకు..

ఎస్ఐఆర్‌పై ఢిల్లీలోని రాంలీలా మైదానంలో నవంబర్ 1న ర్యాలీ పేరుతో వెళ్తా మంటూ చెబుతున్న రేవంత్ రెడ్డి తీరు.. రో మ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేలు వాయించినట్లుగా ఉందని మండిపడ్డారు. రాష్ట్రంలో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయని, 600లకు పైగా మండలా ల్లో దాదాపు 330 మండలాలు వర్షాభా వం, కరువుతో అల్లాడుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు.తెలంగాణవ్యాప్తంగా 6 వేల చెరువులు ఉంటే కేవలం 500 చెరువుల్లో మాత్రమే నీరు నిలిచి ఉందని, రాజధాని హైదరాబాద్ నగరంలోనే రోజుకు సుమారు 8 వేల వాటర్ ట్యాంకర్ల ద్వారా ప్రజలు తాగునీటిని కొనుగోలు చేసుకోవాల్సిన దుస్థి తి దాపురించిందని గుర్తుచేశారు. ప్రజలు ఇంతటి నీటి సంక్షోభాన్ని, కష్టాలను ఎదుర్కొంటుంటే వాటిని పరిష్కరించడం మానే సి, బాధ్యతను గాలికి వదిలేసి రాహుల్ గాం ధీని ప్రసన్నం చేసుకునేందుకు ఢిల్లీ బాట పట్టడం క్షమించరాని నేరమన్నారు.మ్యాప్‌లు చూడండిసర్ ప్రక్రియ చట్టబద్ధంగా ముగింపు దశ కు చేరినా కాంగ్రెస్ నేతలు అసత్య ప్రచారాలను ఆపడం లేదని ఆయన ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సూటిగా సవా ల్ విసురుతూ..'మీ సొంతూరు కొండారెడ్డిపల్లికే వస్తా.. టైం చెప్పండి.. అక్కడికే వస్తాను. మీ ఊరిలో అర్హులైన ఓటర్ల ఓట్లు అన్యాయంగా ఎక్కడ డిలీట్ అయ్యాయో చూపిం చండి. గతంలో మీ మంత్రులు విసిరిన సవాల్‌ను నేను స్వీకరించిన తర్వాత వారు పత్తా లేకుండా పోయారు. రాజ్యాంగబద్ధంగా అర్హ త ఉన్న ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉంటుం ది తప్ప ఏ ఒక్కరి ఓటును అక్రమంగా తొలగించరని' ఆయన స్పష్టం చేశారు.రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేస్తానంటూ రేవంత్ రెడ్డి జోకులు వేస్తున్నారని, అయితే రాహుల్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల సంఖ్య 2008 నాటి 1182 నుంచి నేడు 660 స్థాయికి పడిపోగా, బీజేపీ బలం 880 నుంచి 1500 పైచిలుకుకు ఎగబాకిందని గణాంకాలతో వివరించారు. మార్కెట్‌లో ఇప్పటికే విఫలమైన ఉత్పత్తిని మళ్లీ ప్రమోట్ చేయాలని చూడటం హాస్యాస్పదమని పేర్కొన్నారు.అలాగే, గోదావరి ఉమ్మడి నది అని, జీఆర్ఎంబీ ఇచ్చే అవార్డును రెండు తెలుగు రాష్ట్రాలు గౌరవిం చాల్సిందేనని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని కన్నెపల్లి (మేడిగడ్డ) బ్యారేజీ నాణ్యత లోపాలకు గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాల బాధ్యతారాహిత్యమే కారణమని స్పష్టం చేశారు.

ఎన్డీఎస్ఏ రిపోర్ల ను ఎన్నడూ అడ్డుకోలేదని, రైతుల ప్రయోజనాల దృష్ట్యా మరమ్మతులు తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేశారు. నీటి వివాదాల్లో జిల్లాల మధ్య చిచ్చుపెట్టి ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టడం కాంగ్రెస్ మానుకోవాలని, తెలంగాణలోని ప్రతి ప్రాంతానికి, ప్రతి జిల్లాకు న్యాయబద్ధంగా నీటి వాటా దక్కేలా ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన తేల్చిచెప్పారు. బీజేపీ పాదయాత్రను ట్యాంక్‌బండ్‌పై నిర్వహించే అవకాశముంది.

రామ్‌లీలా ర్యాలీకి 10 లక్షల మంది

(మొదటి పేజీ తరువాయి)

టార్గెట్లను నిర్దేశించింది. ర్యాలీ కోసం మరికొద్ది నెలల్లో ఎన్నికలు జరిగే ఉత్తరప్రదేశ్, పంజాబ్ రాష్ట్రాల నుంచి 3 లక్షల మందిని తరలించాలంటూ కాంగ్రెస్ అధిష్టానం టార్గెట్ పెట్టింది. ఆయా రాష్ట్రాల నేతలతో ఇప్పటికే పార్టీ ప్రధాన కార్యదర్శులు ప్రియాంకాగాంధీ, కేసీ వేణుగోపాల్ సమీక్షలు జరిపారు. ఢిల్లీతో పాటు పొరుగున ఉన్న హరియాణా, రాజస్తాన్, మధ్యప్రదేశ్‌ల నుంచి లక్ష మంది చొప్పున తీసుకురావాలంటూ రాష్ట్ర నాయకత్వాలను ఆదేశించింది. తెలంగాణ సహా దక్షిణాది రాష్ట్రాల నుంచి ఒక్కో రాష్ట్రానికి 15 వేల మంది చొప్పున సమీకరించాలని ఏఐసీసీ ఆదేశించింది.

అర నిమిషంలోనే ఆందోళనలకు చెక్: రాహుల్

నవంబర్ 1న కూటమి పార్టీలు చేపట్టిన ఈ ర్యాలీపై ఢిల్లీ వ్యాపార సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి. చాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ (సీటీఐ) అధ్యక్షుడు బ్రిజేష్ గోయల్ నేతృత్వంలోని ప్రతినిధులు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని వారు కలిశారు. పండగల వేళ రిటైల్, హోల్‌సేల్ వ్యాపారాలకు కీలకమైన సమయంలో భారీ నిరసన నిర్వహిస్తే తమ వ్యాపారాలు దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు.దీనిపై రాహుల్‌గాంధీ సోమవారం ఎక్స్ వేదికగా స్పందించారు. వ్యాపారుల ఇబ్బందులను తాము అర్థం చేసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం మెట్రో సేవలను నిలిపివేసి, రహదారులను దిగ్బంధించి దేశ రాజధానిని అష్టదిగ్బంధనం చేసిందని రాహుల్ విమర్శించారు. ప్రధాని మోదీ సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌ను వెంటనే పదవి నుంచి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. 'జ్ఞానేశ్‌ను మోదీ తొలగిస్తే 30 సెకన్లలోనే ఆందోళనలు ఆగిపోతాయి'అని పేర్కొన్నారు.

ర్యాలీని విజయవంతం చేయండి: ఖర్గే పిలుపు

దేశంలో భారీ స్థాయిలో ఓట్ల చోరీ జరిగిందని, ఇప్పటికీ కొనసాగుతోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. కోట్లాది మంది పౌరుల రాజ్యాంగబద్ధమైన ఓటు హక్కు ప్రమాదంలో పడిందని ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. సీఈసీ రాజీనామా, సర్ ప్రక్రియను తక్షణమే నిలిపివేయా లని డిమాండ్ చేస్తున్నామని, రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణ లక్ష్యంగా నవంబర్ 1న చేపట్టిన మహా ర్యాలీలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

తుమ్మిడిహెట్టిపై పునఃపరిశీలన!

(మొదటి పేజీ తరువాయి)

ముందు పలు అంశాలపై అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సాంకేతిక, పర్యావరణ, పరిపాలనాపరమైన అంశాలను పరిశీలించాలని స్పష్టం చేశారు. మహారాష్ట్రపై, తమ ప్రజలపై ఎలాంటి ప్రతికూల ప్రభావం లేకపోతే, 148 మీటర్ల ఎత్తుతో తుమ్మిడిహెట్టి బరాజ్ నిర్మాణానికి గతంలో రెండు రాష్ట్రాల మధ్య జరిగిన ఒప్పందాన్ని పున: పరిశీలించడానికి అభ్యంతరం లేదని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ బృందం సోమవారం ముంబైలోని సహ్యాద్రి స్టేట్ గెస్ట్ హౌస్‌లో ఫడ్నవీస్‌తో సమావేశమై తుమ్మిడిహెట్టి బరాజ్‌పై చర్చలు జరిపింది. తొలుత బరాజ్ ప్రాధాన్యతపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ప్రజెంటేషన్ ఇచ్చారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చరిత్ర, సంస్కృతి, గిరిజనుల జీవన పరిస్థితులు, ఆర్థిక వెనుకబాటుతనాన్ని వివరించారు. బరాజ్ ఎత్తు పెంపు ప్రతిపాదనలు, నీటి లభ్యత, ముంపు ప్రభావం, ఇతర సాంకేతిక అంశాలపై సమావేశంలో చర్చించారు.

గతంలోనూ సానుకూల వైఖరి: ఫడ్నవీస్

తుమ్మిడిహెట్టి బరాజ్ విషయంలో గతంలోనూ మహారాష్ట్ర సానుకూల వైఖరి అనుసరించిందని ఫడ్నవీస్ గుర్తుచేశారు. బరాజ్ నిర్మాణ స్థలం, వివిధ ఎత్తుల వద్ద ముంపు ప్రభావం, అవసరమైన భూమి విస్తీర్ణాన్ని తమ స్వతంత్ర అధ్యయనంలో పరిశీలిస్తామని, ఈ అధ్యయనంలో వెల్లడయ్యే అంశాలు, అంచనాలపై తెలంగాణకు అభ్యంతరాలు ఉంటే రెండు రాష్ట్రాల అధికారులు వాటిపై చర్చిస్తారని ఫడ్నవీస్ తెలిపారు. అవసరమైతే నిపుణుల అభిప్రాయాలను కూడా తీసుకుంటామన్నారు. గతంలో ఇచి?చన అనుమతుల అనంతరం ప్రాజెక్టు వల్ల ఏర్పడే వాస్తవ ముంపు ప్రాంతం తొలుత అంచనా వేసిన దానికంటే పెరిగినట్లు గుర్తించామని తెలిపారు. ఈ నేపథ్యంలో వాస్తవాలు, సాంకేతిక అంశాల ఆధారంగా తదుపరి నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు.

మంచి పొరుగు రాష్ట్రాలుగా ముందుకెళ్లాలి..

తెలంగాణ నీటి అవసరాల విషయంలో సహకరించడానికి ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే మహారాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణకే ప్రాధాన్యం అని ఫడ్నవీస్ తెలిపారు. తుమ్మిడిహెట్టి విషయంలో కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) కూడా అవసరమైన అధ్యయనాలు, సాంకేతిక పరిశీలనలు చేపడుతుందని చెప్పారు. ఆలోగా రెండు రాష్ట్రాల నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శుల నేతృత్వంలో అధికారుల కమిటీ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. బరాజ్ ఎత్తు, నీటి లభ్యతపై ఈ కమిటీ సమగ్రంగా అధ్యయనం చేయాలని సూచించారు. మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే భూములు, ప్రభావిత ప్రాంతాలను పరిశీలించాలన్నారు. ప్రాజెక్టు స్థలంలో మార్పులతో ముంపు ప్రాంతంపై పడే ప్రభావం, సంబంధిత అభయారణ్యం పరిధిలోకి వచ్చే ప్రాంతాలు, నదీ పరివాహక ప్రాంతం వెలుపల అవసరమయ్యే భూముల వివరాలను పరిశీలిస్తామని వెల్లడించారు. పరిహారం, ఇతర సాంకేతిక అంశాలనూ అధ్యయనం చేయాలని చెప్పారు. అవసరమైతే ప్రత్యామ్నాయాలను కూడా అధ్యయనం చేయాలని, రెండు రాష్ట్రాల అధికారులు, సాంకేతిక నిపుణులు సంప్రదింపులు జరపాలని సూచించారు. తదుపరి సమావేశాల నిర్వహణ, కాలపరిమితులను నిర్ణయించాలన్నారు.

ప్రాజెక్టుపై ముందుకు వెళ్లేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని మహారాష్ట్ర సీఎం చెప్పారు. స్నేహ భావం, సోదర భావంతో మంచి పొరుగు రాష్ట్రాలుగా ముందుకు వెళ్లాలని అభిప్రాయపడ్డారు. తెలంగాణతో తనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని గుర్తుచేశారు. సరిహద్దులోని ఆదిలాబాద్ ప్రాంతంతో ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. తన అమ్మమ్మ తెలుగు మాట్లాడతారని చెప్పారు.

రెండు రాష్ట్రాలను కలిపే వారధి: సీఎం రేవంత్

దేశ రక్షణ, వ్యూహాత్మక రంగాల విషయంలో ఆదిలాబాద్ ప్రాంతానికి ఉన్న ప్రాధాన్యతను సీఎం రేవంత్ ప్రస్తావించారు. ఆదిలాబాద్‌లో ప్రతిపాదిత రక్షణ, పౌర విమానాశ్రయ సదుపాయం అందుబాటులోకి వస్తే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి ఊతమిస్తుందని తెలిపారు. మహారాష్ట్రలోని సరిహద్దు ప్రాంతాలకూ ప్రయోజనం కలుగుతుందని వివరించారు. విమానాశ్రయంతో రెండు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో రవాణా సదుపాయాలతో పాటు ఆర్థిక కార్యకలాపాలు, అభివృద్ధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. తుమ్మిడిహెట్టి కేవలం సాగునీటి ప్రాజెక్టుగానే కాకుండా, రెండు రాష్ట్రాలను భౌతికంగా అనుసంధానించే వారధిగా నిలుస్తుందని చెప్పారు. తెలంగాణ--మహారాష్ట్ర మధ్య చారిత్రక, సాంస్కృతిక సంబంధాలున్నాయంటూ పూర్వ హైదరాబాద్ సంస్థానంతో రెండు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాలకు ఉన్న చారిత్రక అనుబంధాన్ని ముఖ్యమంత్రి ప్రస్తావించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రధానంగా వెనుకబడిన అటవీ ప్రాంతమని చెబుతూ అక్కడి గిరిజనులు, ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను ఫడ్నవీస్ దృష్టికి తీసుకెళ్లారు. వారి జీవితాల్లో వెలుగులు నింపాల్సిన అవసరం ఉందన్నారు. ఇలావుండగా..హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు మహారాష్ట్ర సీఎంను ముఖ్యమంత్రి ఆహ్వానించారు. ఈ సదస్సుకు హాజరయ్యేందుకు ప్రయత్నిస్తానని చెప్పారు. తుమ్మిడిహెట్టి బరాజ్‌ను 152 మీటర్ల ఎత్తుతో నిర్మించడమే అత్యంత ప్రయోజనకరమైన ప్రత్యామ్నాయమని మంత్రి ఉత్తమ్ తన ప్రజెంటేషన్‌లో వివరించారు. 2016లో 148 మీటర్ల ఎత్తుతో బరాజ్ నిర్మాణానికి ఒప్పందం జరిగినా, దానితో తెలంగాణ తాగు, సాగునీటి అవసరాలు పూర్తిస్థాయిలో తీరవని చెప్పారు. బరాజ్‌తో మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే వ్యవసాయ భూములకు పరిహారం చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. ప్రస్తుత విద్యుత్ అవసరాలు, ఇంధన వ్యయం, పర్యావరణ పరిరక్షణ, వాతావరణ మార్పులను పరిగణనలోకి తీసుకోవాలన్నారు.



సిరిసిల్లలో శ్రీవారి రథోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. 'గోవిందా.. గోవిందా..' అంటూ భక్తులు చేసిన నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. గరుడసేవలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్పా ల్గొన్నారు. వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.గరుడ వాహనాన్ని లాగారు. వేద పండితులు ఆయనకు ఆశీర్వచనం అందించారు. కేటీఆర్‌తో సెల్ఫీలు దిగేందుకు చిన్నారులు, మహిళలు, యువకులు పోటీ పడ్డారు. భక్తుల రద్దీ నేపథ్యంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ చైర్మన్ పాపారావు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో న్యాప్‌స్కాబ్ చెర్మన్ కొండూరు రవీందర్‌రావు, సర్పంచ్ పిట్ల ఎల్లయ్య, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మండల అధ్యక్షుడు పాపగారి వెంకటస్వామి గౌడ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా రిజైన్ చేసి
పార్టీ మారితే తప్పేంది?

(మొదటి పేజీ తరువాయి)

ఆ మోదించడంలోనూ ఎలాంటి తప్పులేదని, అది స్పీకర్ నిర్ణయానికిలోబడి ఉంటుందని ధర్మాసనం తెలిపింది. ఇటీవల తమిళనాడులోని ఆరుగురు అన్నాడీఎంకే ఎమ్మెల్యేలు తమ పదవులకు రాజీనామా చేసి అధికార పార్టీ టీవీకేలో చేరారు. వారిని ఐదేండ్ల పా టు పోటీకి అనర్హులుగా ప్రకటించాలంటూ అన్నాడీఎంకే పార్టీ తరఫున మద్రాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఆ పిటిషన్‌ను మద్రాస్ హైకోర్టు కొట్టివేసింది. దీన్ని సుప్రీంకోర్టులో అన్నాడీఎంకే పార్టీ తరఫున ఎం శ్రీనివాసన్ సవాల్ చేశారు. ఆ ఆరుగురిపై సీబీఐ విచారణ జరిపించాలని, అనర్హత వే టు వేయాలని అప్పీల్ చేశారు.ప్రధాన న్యా యమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జో య్ మాల్యా బాగ్చి, జస్టిస్ వీ మోహనతో కూడిన సుప్రీం ధర్మాసనం విచారించింది. ఆ ఆరుగురు ఎమ్మెల్యేలు రాజీనామా చేసి వేరే పార్టీలో చేరడం నేరపూరితం కాదని, అ లా చేయడం రాజకీయ ప్రక్రి యలో భాగమేనని ధర్మాసనం స్పష్టం చేసింది. 'ఒక పార్టీ లో ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి.. ఆ తర్వాత ఆ పదవికి రాజీనామా చేసి వేరే పార్టీలో చేరడం రాజకీయాల్లో సహజమే. రాజకీయ ప్రక్రియలో భాగమే. అలా రాజీనామా చేసే వెళ్తుంటారు' అని పేర్కొంది.

సీబీఐ విచారణకు నో

ఆ ఆరుగురు పార్టీ ఫిరాయించారని.. అసెంబ్లీలో అధికార పార్టీ మెజారిటీ నిరూపించుకునేందుకే ఎమ్మెల్యేలుగా రాజీనామా చేశారని, వారిపై సీబీఐ విచారణ జరిపించాలని పిటిషనర్ కోరారు. ఈ వ్యవహారంలో ఇప్పటికే తమిళనాడులో ఎఫ్ఐఆర్ నమోదైందని గుర్తుచేశారు. దీనిపై స్పందించిన జస్టిస్ బాగ్చి.. 'అయితే ఎఫ్ఐఆర్ పై దర్యాప్తు జరగనివ్వండి. చట్టం తన పనితాను చేసుకుపోతుంది' అని తెలిపారు. సీబీఐ విచారణకు నో చెప్పారు.

రిజైన్ చేసి మంత్రి అవుతున్నారు

ఎమ్మెల్యేగా రాజీనామా చేసి మరో పార్టీలోకి వెళ్లి మంత్రులు కూడా అవుతున్నారని, దీన్ని కూడా తప్పుబట్టడానికి ఏమీ లేదని, రాజకీయ ప్రక్రియలో భాగమేనని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. అనర్హత పిటిషన్ పెండింగ్‌లో ఉండగానే వారి రాజీనామాలను అసెంబ్లీ స్పీకర్ ఆమోదించారని, దీనిపై చర్యలు తీసుకోవాలని కూడా పిటిషనర్ కోరగా.. 'రాజీనామా, అనర్హత వేటు అంశాలు వేర్వేరు. అనర్హత వేటు పిటిషన్ పెండింగ్‌లో ఉన్నా రాజీనామాను ఆమోదించడమనేది స్పీకర్ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. దీనిలో జోక్యం చేసుకోలేం' అని ధర్మాసనం తేల్చిచెప్పింది.

ఇదీ కేసు..!

ఈ ఏడాది ఏప్రిల్‌లో జరిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో అన్నాడీఎంకే పార్టీ టికెట్లపై ఎస్.జయకుమార్, మరగతం కుమారవేల్, పీ సత్యభామ, ఇసక్కి సుబ్బయ్య, సీ విజయభాస్కర్, ఎంఆర్ విజయభాస్కర్ ఎమ్మెల్యేలుగా గెలిచారు. వీరిలో ముగ్గురు మే 25న, ఒకరు మే 26, ఇంకొకరు జూన్ 16, మరొకరు జూ న్ 29న తమ పదవులకు రాజీనామా చే సి.. అధికార పార్టీ టీవీకేలో చేరారు. ఇం దులో కుమారవేల్, సత్యభామ ఉప ఎన్నికల్లో టీవీకే అభ్యర్థులుగా పోటీ చేసి గెలి చారు. ఈ ఆరుగురి రాజీనామాలను స్పీ కర్ ఆమోదించడాన్ని సవాల్ చేస్తూ అ న్నాడీఎంకే పార్టీ అప్పట్లోనే మద్రాస్ హైకోర్టును ఆశ్రయించింది.ఆ ఆరుగురిని ఐదేండ్ల పాటు ఎన్నికల్లో పోటీకి దూ రంగా ఉంచాలని, అనర్హత వేటు వేసేలా స్పీకర్‌ను ఆదేశించాలని కోరింది. అయి తే.. రాజీనామాలు స్వచ్ఛందంగా చేసినట్లే ఉన్నాయని, రాజ్యాంగంలోని పదో షెడ్యూల్‌కు లోబడే వారు రాజీనామాలు చేశారని హైకోర్టు పేర్కొంటూ పిటిషన్‌ను కొట్టివేసింది. దీంతో అన్నాడీఎంకే పార్టీ సుప్రీంకోర్టుకు వెళ్లడంతో.. సీజేఐ ధర్మాసనం విచారించి పిటిషన్‌ను డిస్మిస్ చే సింది. రాజీనామాలు ఆమోదించినంత మాత్రాన అనర్హత పిటిషన్లు పక్కకుపోవని, ఆ పిటిషన్లపై నిర్ణీత సమయంలో నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత స్పీకర్ కు ఉంటుందని స్పష్టం చేసింది.

ఎన్నికల ఖర్చు వసూలు చేయాలన్న పిటిషనర్

ఎమ్మెల్యే పదవులకు ఆరుగురు రాజీనామా చేసినందున ఉప ఎన్నికల ఖర్చు కూడా వారి నుంచే వసూలు చేయాలని పిటిషనర్ గతంలో మద్రాస్ హైకోర్టును అభ్యర్థించారు. ఆ మొత్తాన్ని ముందుగానే డిపాజిట్ చేసేలా ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేయగా.. హైకోర్టు తిరస్కరించింది.

రక్షణ రంగానికి భారీ ఊతం..
రూ.2.12 లక్షల కోట్ల ప్రతిపాదనలకు ఆమోదం

భారత త్రివిధ దళాల సామర్థ్యాలను మరింత బలోపేతం చేసే దిశగా రక్షణశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రూ.2.12 లక్షల కోట్ల వ్యయంతో సైనిక సామగ్రి కొనుగోలుకు పచ్చజెండా ఊపింది. రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన సమావేశమైన 'రక్షణ కొనుగోళ్ల మండలి').. సంబంధిత ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. తేలికపాటి మల్టీరోల్ హెలికాప్టర్లు, దీర్ఘశ్రేణి ఆత్మాహుతి డ్రోన్లు, రాడార్ల వంటివి ఇందులో ఉన్నాయి. ఈ కొనుగోళ్లలో 82 శాతం దేశీయంగానే చేయనున్నారు.

భారీ యుద్ధాల కోసం.. 'కోట' కడుతోన్న అమెరికా..!

భారత సైన్యం కోసం తేలికపాటి మల్టీరోల్ హెలికాప్టర్లు, అతి స్వల్పశ్రేణి గగనతల రక్షణ వ్యవస్థ , దీర్ఘశ్రేణి ఆత్మాహుతి డ్రోన్ల వంటి ఆయుధ వ్యవస్థల కొనుగోలుకు డీఏసీ ఆమోదముద్ర వేసింది. నౌకాదళం కోసం 'యాక్టివ్ ఆఫ్‌బోర్డ్ డెకాయ్ సిస్టమ్' క క్షిపణుల నుంచి రక్షణ కల్పించడంలో ఏఓడీఎస్ సాయపడుతుందని రక్షణశాఖ తెలిపింది.



రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు అచలాపూర్ విద్యార్థిని ఎంపిక

(రాంపెల్లి చంద్రశేఖర్ ప్రజాతీర్పు

తాండూర్ మండలం రిపోర్టర్) అక్టోబరు 26

తాండూర్ మండలం అచలాపూర్ జెడ్పీహెచ్ఎస్ పదో తరగతి విద్యార్థిని చౌల్ల హర్షిత రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైంది. పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో మంచిర్యాల పట్టణంలోని ట్రినిటీ హైస్కూల్‌లో నిర్వహించిన ఉమ్మడి ఆదిలాబాద్ జోనల్ స్థాయి కబడ్డీ పోటీల్లో మంచిర్యాల జిల్లా జట్టు ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించింది. జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించిన హర్షిత అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. వచ్చే నెల మహబూబ్‌నగర్ జిల్లాలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీలకు హర్షిత ఎంపికైనట్లు పాఠశాల పీడీ ఏ. సాంబమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు పి. ఉమాదేవి, ఏఏపీసీ చైర్మన్ చిలుకమ్మ, సర్పంచ్ మారిశెట్టి స్రవంతి, ఉపసర్పంచ్ గట్టు సంతోష్, వార్డు సభ్యుడు పాపయ్య, సీనియర్ నాయకులు మారిశెట్టి శ్రీనివాస్, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు హర్షితను అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ రాణించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో ఘనంగా అశ్విని శుక్ల పౌర్ణమి యజ్ఞం

- లోకకల్యాణం, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రత్యేక ప్రార్థనలు

(ఇమ్రాన్ జోహ్రా, ప్రజాతీర్పు, కరీంనగర్) అక్టోబర్ 26

నగరంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో అశ్విని శుక్ల పౌర్ణమి సందర్భంగా యజ్ఞ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంతో పాఠశాల ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. యజ్ఞ కార్యక్రమంలో ఇంజనీర్ కోల అన్నారెడ్డి, ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్ తదితరులు పాల్గొని భగవంతుని ఆశీస్సులు పొందారు. లోకకల్యాణం, సమాజ శ్రేయస్సు, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువల ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేయడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలకపాత్ర పోషిస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు. విద్యార్థుల్లో సద్గుణాలు, క్రమశిక్షణ, నైతిక విలువలు, సంస్కారాలను పెంపొందించేందుకు ఆధ్యాత్మిక కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలగందుల సత్యనారాయణ, గట్టు శ్రీనివాస్, కొత్తూరు ముకుందం, గట్టు రాంప్రసాద్, నడిపెల్లి దీన్ దయాల్ రావు, అప్పిడి వకుళ దేవి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమ వివరాలను పాఠశాల ప్రధానాచార్యులు మోర రణధీర్ తెలియజేశారు.



పవిత్ర రామాయణ ఇతిహాస రచయిత మహర్షి...

ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్.

(కళాశ్రీ గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 26.

వాల్మీకి జయంతి సందర్భంగా సోమవారం జగిత్యాల రూరల్ మండలం అంతర్గం గ్రామంలో వాల్మీకి బోయ సంఘం లో వాల్మీకి చిత్ర పటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించి,నియోజకవర్గ ప్రజలందరికీ వాల్మీకి జయంతి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ మాట్లాడుతూ మహర్షి వాల్మీకి జీవితం ఈ సృష్టి ఉన్నంత కాలం స్ఫూర్తినిస్తూనే ఉంటుంది. వాల్మీకి కీర్తిప్రతిష్టల్ని ఆయన జయంతి సందర్భంగా స్మరించుకోవడం మన పూర్వజన్మ సుకృతం. సామాన్య ప్రజలకు రామాయణం అర్థమయ్యే విధంగా రామాయణాన్ని రచించిన వాల్మీకిని అందరు గుర్తుంచుకోవాలని కోరారు.మన ధర్మాన్ని మనం కాపాడుకోవాలి ఇతర మతాలను గౌరవించాలి అని అన్నారు.బ్రిటిష్ వారి హయాంలో మన సంస్కృతి సంప్రదాయాలు గ్రంథాలు కనుమరుగు చేసే ప్రయత్నం చేశారు.గ్రామంలో వాల్మీకి ఆలయ నిర్మాణం కోసం తన వంతుగా కృషి చేస్తా అన్నారు.జగిత్యాల నియోజకవర్గం లో విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యం .200 కోట్ల తో ఇటిగ్రేటెడ్ స్కూల్ కు భూమిపూజ,235కోట్ల తో ఆసుపత్రి పనులు జరుగుతున్నాయి. తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను అంతర్గం గ్రామానికి మంజూరు చేయటం జరిగింది.లింగం చెరువు ను సుందరీకరణ చేయటం జరిగింది. గ్రామానికి చెందిన మండల దేవయ్య మెదడు నరాల సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఉండగా చికిత్స చేసుకొనే ఆర్థిక స్తోమత లేక ఇబ్బందిపడుతూ ఉండగా స్థానిక నాయకులు దేవయ్య ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా స్పందించిన ఎమ్మెల్యే సీఎం సహాయ నిధి ద్వారా 2లక్షల50వేల రూపాయల ఎల్వోసి నీ మంజూరు చేయించి అంతర్గం లో ఈరోజు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నోముల రమ్య శేఖర్ రెడ్డి, ఉప సర్పంచ్ బాలు గౌడ్ మాజీ సర్పంచులు నక్కల రవీందర్ రెడ్డి బోనగిరి నారాయణ ఏ ఎం సి డైరెక్టర్ రాజి రెడ్డి పి ఏ సి ఎస్ డైరెక్టర్ రాజయ్య,మాజీ ఎల్లాల రాజిరెడ్డి, నాయకులు అరుణ్ బోయ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణితో సమస్యల పరిష్కారం

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్.

(పాష సయ్యద్, వేములవాడ, ప్రజాతీర్పు) అక్టోబర్ 26

ప్రజావాణిలో వచ్చే సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి.. ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ అర్జీలు స్వీకరించారు. మొత్తం 163 అర్జీలు రాగా, సంబంధిత అధికారులకు అందజేసి.. పరిష్కరించాలని ఆదేశించారు. సిరిసిల్ల ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 04 దరఖాస్తు రాగా, సంబంధిత అధికారులకు అందజేసి.. పరిష్కరించాలని ఆదేశించారు. వేములవాడ ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి దరఖాస్తులు రాగా, సంబంధిత అధికారులకు అందజేసి పరిష్కరించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలోని అన్ని మండలాల్లోని ఎంపీడీఓ కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 01 గంట వరకు ప్రజావాణి ఎంపీడీఓలు నిర్వహించి.. ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.



సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంతోపాటు సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవో కార్యాలయాలు, అన్ని ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా రెవెన్యూ డివిజన్ల కార్యాలయాలు, ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రజావాణి కొనసాగుతుందని, స్థానిక ప్రజలు తమ అర్జీలు అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అన్ని చోట్ల అప్లికేషన్లు ఆన్లైన్ చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐడీఓసీ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.



22వ వార్డులో గ్రాడ్యుయేట్ ఓట్ల పండుగ

- ఇల్లందులో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తమ రెడ్డికి మద్దతుగాకౌన్సలర్ శివకిరణ్ ఇంటింటి ప్రచారం

(పానకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు ఇల్లందు) అక్టోబర్ 26

ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఇల్లందు పట్టణంలో కాంగ్రెస్ పార్టీలో ఉత్సాహం నెలకొంది. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తమ రెడ్డి గెలుపే లక్ష్యంగా ఇల్లందు మున్సిపాలిటీలోని 22వ వార్డులో విస్తృతంగా గ్రాడ్యుయేట్ ఓట్ల నమోదు కార్యక్రమం చేపట్టారు. 22వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ కొర్లపాటి శివకిరణ్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం నుండి సాయంత్రం వరకు వార్డులోని ప్రతి గల్లీ, ప్రతి ఇంటికి తిరుగుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ, బీఈడీ, తదితర ఉన్నత చదువులు పూర్తి చేసిన యువతీ యువకులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, ప్రైవేట్ ఉద్యోగులను గుర్తించి వారి వివరాలను సేకరించారు.

చాలా మంది పట్టభద్రులకు ఓటు నమోదు ప్రక్రియపై సరైన అవగాహన లేకపోవడం, ఆన్ లైన్ లో అప్లై చేయడం రాకపోవడంతో కౌన్సిలర్ శివకిరణ్ స్వయంగా దగ్గరుండి వారి డిగ్రీ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, ఓటరు కార్డు, ఫోటో తదితర పత్రాలను సేకరించి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఆన్ లైన్ లో నమోదు చేయించేందుకు సహకరించారు. గ్రాడ్యుయేట్ ఓటు వల్ల కలిగే ప్రయోజనాలు, శాసన మండలిలో పట్టభద్రుల గొంతు వినిపించేందుకు దాని ఆవశ్యకతను ప్రతి ఒక్కరికి వివరించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కొర్లపాటి శివకిరణ్, పట్టణ అధ్యక్షుడు బోళ్ల సూర్యం మాట్లాడుతూ ఉమ్మడి మూడు జిల్లాల పట్టభద్రుల సమస్యలు, నిరుద్యోగ సమస్యలు, విద్యా, ఉపాధి సమస్యలపై శాసన మండలిలో గళం వినిపించే నాయకుడు సర్వోత్తమ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ ఆయనను బరిలోకి దింపింది. ఆయన గెలుపు కోసం మేమంతా కృషి చేస్తున్నాం. 22వ వార్డులో అర్హులైన ప్రతి ఒక్క పట్టభద్రుని ఓటరుగా నమోదు చేయడమే మా లక్ష్యం" అని అన్నారు.గత ఎమ్మెల్సీ ఎన్నికలతో పోలిస్తే ఈసారి యువతలో చైతన్యం ఎక్కువగా ఉందని, వార్డులో ఇప్పటికే ఎక్కువ సంఖ్యలో గ్రాడ్యుయేట్ ఓట్లను గుర్తించామని ఆయన తెలిపారు. ఎన్నికల నాటికి వార్డు నుండి అత్యధిక ఓట్లను నమోదు చేయించి, సర్వోత్తమ రెడ్డి గెలుపులో 22వ వార్డు కీలక పాత్ర పోషించేలా చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వెంట ఆలేటి చిన్ని, కొలపురి ఝాన్సీ, పొట్ల శీను, సతీష్ కుమార్ పాసి, రమేష్ గౌడ్, ప్రసాద్ నాయక్, గాడి పల్లి భగత్, సాయి తదితరులు పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు.

మగ్దంపూర్ శివారులో పేకాట గుట్టురట్టు.. నలుగురు పట్టివేత!

రూ.5,070 నగదు, 4 మొబైల్ ఫోన్లు, 2 బైక్‌లు స్వాధీనం

మహమ్మద్ నగర్ / అక్టోబర్ 26(ప్రజా తీర్పు):

మహమ్మద్ నగర్ మండలం మగ్దంపూర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న స్థావరంపై పోలీసులు మెరుపు దాడి చేశారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.5,070 నగదు, నాలుగు మొబైల్ ఫోన్లు, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు తదుపరి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా జూదం ఆడుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఎస్ ఐ శివకుమార్ సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని, జూదానికి పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



మహనీయుడు శ్రీ వాల్మీకి మహర్షి

- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్. ప్రసూనాంబ...

(కళాశ్రీ గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 26.

ప్రపంచానికి ధర్మం, న్యాయం, సత్యం, సేవా మార్గాలను చాటిన శ్రీ రామాయణ మహాకావ్య రచయిత, ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగాజిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్. ప్రసూనాంబ ఆ మహనీయుని చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్. ప్రసూనాంబ మాట్లాడుతూలి ఇతిహాస రామాయణ మహాకావ్యాన్ని గ్రంథం రూపంలో మానవాళికి అందించిన మహనీయుడు మహర్షి అన్నదమ్ముల బంధాన్ని, ఇచ్చిన మాటకు కట్టుబడే విధానం, గురు భక్తి లాంటి ఆచరనీయమైన పద్ధతులను రామాయణం ద్వారా రచించారని గుర్తు చేశారు. ఈరోజు శ్రీ వాల్మీకి జయంతి సందర్భంగా, మనకు జీవిత పాఠాలను నేర్పిన రామాయణాన్ని గుర్తు చేసుకోవాలి అని పేర్కొన్నారు. శ్రీ వాల్మీకి రచించిన రామాయణం, చెడు మీద మంచి విజయం సాధిస్తుందన్న సందేశాన్ని అందిస్తుంది అని అన్నారు.ఇది కేవలం ఒక కథ మాత్రమే కాదు, ధర్మం, నీతి, స్నేహం, కుటుంబ విలువలను మనకు నేర్పే ఒక అద్భుత పాఠంలా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో జగిత్యాల ఆర్డివో మధు సుధన్, బిసి వెల్ఫెర్ అధికారి జయ రాజ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హుస్సేనీపురా రోడ్ నంబర్ 9లో రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం

- మేయర్ కొలగాని శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రారంభం..

సహకరించిన ప్రజలకు కార్పొరేటర్ షేక్ యూసుఫ్ కృతజ్ఞతలు

(ఇమ్రాన్ జోహ్రా, ప్రజాతీర్పు, కరీంనగర్) అక్టోబర్ 26



నగరంలోని హుస్సేనీపురా 32వ డివిజన్ రోడ్ నంబర్ 9లో రోడ్డు నిర్మాణ పనులను కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్ ప్రారంభించారు. స్థానిక ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడంలో భాగంగా చేపట్టిన ఈ పనులు ప్రాంత అభివృద్ధికి దోహదపడనున్నాయి. ఈ సందర్భంగా 32వ డివిజన్ బీఆర్ఎస్ కార్పొరేటర్ షేక్ యూసుఫ్ మేయర్ కొలగాని శ్రీనివాస్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభానికి హాజరై, ప్రాంత అభివృద్ధికి సహకారం అందించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే తనపై నమ్మకం ఉంచి, నిరంతరం సహకారం అందిస్తున్న 32వ డివిజన్ ప్రజలకు, హుస్సేనీపురా నివాసితులందరికీ షేక్ యూసుఫ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆదరణ, ప్రోత్సాహమే మరింత బాధ్యతతో పనిచేసేందుకు తనకు స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. ప్రజల సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు అల్లాహ్ కృపతో రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభ కార్యక్రమం విజయవంతంగా జరిగిందని షేక్ యూసుఫ్ తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా డివిజన్‌లో రహదారుల అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదలతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల సంక్షేమం, హుస్సేనీపురా అభివృద్ధి తన ప్రధాన ప్రాధాన్యతలని స్పష్టం చేశారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, అందరి సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మేయర్, స్థానిక ప్రజలు, సహకరించిన ప్రతి ఒక్కరికీ షేక్ యూసుఫ్ మరోసారి కృతజ్ఞతలు తెలియజేశారు.

నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం

(కళాశ్రీ గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 26.



జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామంలో రూ.20 లక్షల నిధులతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, గ్రామ పంచాయతీ భవనాలు ప్రజలకు మెరుగైన పరిపాలనా సేవలు అందించేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. రాజకీయాలు ఎన్నికల వరకు పరిమితం అని అభివృద్ధి నిరంతర ప్రక్రియ అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు తో పేద ప్రజల సొంతింటి కల సాకారం అవుతుంది అన్నారు. ఎల్ నీ నో సూపర్ ఎల్ నీ నో గా మారబోతోంది అని ప్రజలు అప్రమత్తం గా ఉండి కరెంట్ నీరు పొదుపుగా వాడాలని అన్నారు. రైతులు ఆరుతడి పంటలు సాగు వైపు ఆలోచన చేయాలని సూచించారు. రైతుల పంట ఉత్పత్తుల అమ్మకం ప్రక్రియలో ,కరెంట్ విషయం లో సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజెంగి నందయ్య, ఆత్మ చైర్మన్ కాటిపల్లి గంగారెడ్డి, ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కొలుగూరి దామోదర్ రావు, ఉపసర్పంచ్ లక్ష్మణ్, ఎంపీడీఓ రమాదేవి, ఎంఆర్ఓ హకీం, ఎం పి ఓ రవి బాబు, ఏఈ విజయ్, మాజీ సర్పంచ్ అంకం సతీష్,పెండెం రాములు, నక్కల రవీందర్ రెడ్డి,బాల ముకుందం,వార్డు సభ్యులు, గ్రామస్తులు, నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గీతం విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట

- మూడు ప్రత్యేక విభాగాల ద్వారా విద్యార్థులకు కెరీర్ మద్దతును బలోపేతం చేస్తుంది

పటాన్ చేరు, అక్టోబరు 26 ప్రజాతీర్పు ప్రతినిధి

రోజురోజుకూ మారిపోతున్న సాంకేతికతకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్ది, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తర్ఫీదు ఇచ్చి, వారి నైపుణ్యాభివృద్ధికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం పెద్దపీట వేస్తోంది. గీతం వృత్తి సలహా కేంద్రం (జీసీజీసీ)లోని శిక్షణ, మార్గదర్శకత్వం, వృత్తి సలహాల (టీఎంసీజీ) విభాగం కింద తన విద్యార్థి సహాయక సేవలను మరింత బలోపేతం చేసింది. ఇప్పుడు ప్రత్యేక బృందాలు శిక్షణ, మెంటరింగ్, ప్రత్యామ్నాయ కెరీర్ మార్గదర్శకత్వాన్ని నిర్వహిస్తున్నాయి. గీతం మూడు ప్రాంగణాలలో ప్రత్యేక సంప్రదింపు వ్యక్తులను నియమించడం ద్వారా కేంద్ర శిక్షణ, మార్గదర్శకత్వం, వృత్తి సలహాల బృందాన్ని బలోపేతం చేస్తున్నామని, తద్వారా విద్యార్థులు వారి విద్యా, వృత్తి ప్రయాణంలోని ప్రతి దశలో స్థిరమైన, సుసంఘటిత మద్దతును పొందేలా చూస్తున్నట్టు టీఎంసీజీ డైరెక్టర్ డాక్టర్ రోజీనా మాథ్యూ వెల్లడించారు. శిక్షణ, సామర్థ్య అభివృద్ధి (టీసీడీ) విభాగం, కంపెనీ-నిర్దిష్ట శిక్షణ, గ్లోబల్ సర్టిఫికేషన్లు, ఏఐ-ఆధారిత ప్రాక్టీస్ ప్లాట్ ఫారాలు, జీసీజీసీ క్రెడిట్ కోర్సులు, నిపుణుల నేతృత్వంలోని నైపుణ్యాభివృద్ధి సెషన్లు, కోక్యూబ్స్, సీటీ3 అసెస్ మెంట్లు, హ్యాకథాన్ల ద్వారా విద్యార్థులను పరిశ్రమకు సిద్ధం చేయడంపై దృష్టి సారిస్తుందని డాక్టర్ రోజీనా తెలియజేశారు. కెరీర్ కౌన్సెలింగ్, మెంటరింగ్ (సీసీఎం) విభాగం, విద్యార్థులు సరైన నిర్ణయాలు తీసుకోవడంలో సహాయ పడటానికి అధ్యాపకులు, నిపుణుల మార్గదర్శకత్వం, కెరీర్ కౌన్సెలింగ్, బలాలు, ఆసక్తులను గుర్తించడం, వ్యక్తిగతీకరించిన కెరీర్ ప్రణాళికను అందిస్తుందన్నారు. ప్రత్యామ్నాయ కెరీర్ సేవలు (ఏసీఎస్) విభాగం, విద్యార్థులకు సంప్రదాయ ప్రాంగణ నియామకాలకు మించిన మార్గాల వైపు మార్గనిర్దేశం చేస్తుందని తెలిపారు. వీటిలో విదేశీ విద్య, క్యాట్, గేట్, ఐఐటీ జామ్, జీపాట్, సీఎస్ఐఆర్ నీట్ వంటి పోటీ పరీక్షలు, యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్, ఇతర ప్రభుత్వ ఉద్యోగాలు, రక్షణ రంగ ఉద్యోగాలు వంటివి ఉన్నాయని డాక్టర్ రోజీనా పేర్కొన్నారు. ప్రతి విభాగానికి కేంద్ర సమన్వయకర్తలను నియమించామని, అసిస్టెంట్ డైరెక్టర్లుగా ఆర్. సంపత్ కుమార్, ఎ.ఎస్. పద్మజ, అసిస్టెంట్ మేనేజర్ గా జి. విష్ణుప్రియలు శిక్షణ, సామర్థ్య అభివృద్ధి కార్యకలాపాలను సమన్వయం చేస్తారని తెలిపారు. డిప్యూటీ డైరెక్టర్ గా ప్రొఫెసర్ పి.సరిత, డిప్యూటీ మేనేజర్ గా రంజనా ఫెర్నాండో కెరీర్ కౌన్సెలింగ్, మెంటరింగ్ విభాగానికి నాయకత్వం వహిస్తారన్నారు. డిప్యూటీ డైరెక్టరుగా డాక్టర్ బి. రవికాంత్ ప్రత్యామ్నాయ కెరీర్ సేవలు విభాగానికి అధిపతిగా ఉంటారని తెలిపారు. విద్యార్థులు సరైన సహాయాన్ని సులభంగా పొందేందుకు, విశ్వవిద్యాలయ మూడు ప్రాంగణాలలో క్యాంపస్-స్థాయి సంప్రదింపు వ్యక్తులను కూడా నియమించామని, వీరు కేంద్ర బృందంతో కలిసి పనిచేస్తారని డాక్టర్ రోజీనా వివరించారు. ప్రతి విద్యార్థికి అందుబాటులో ఉండే, వ్యక్తిగతీకరించిన, సమగ్రమైన కెరీర్ మద్దతును అందించాలనే తమ నిబద్ధతను ఈ కార్యక్రమం ప్రతిబింబిస్తుందని టీఎంసీజీ డైరెక్టర్ డాక్టర్ రోజీనా మాథ్యూ పేర్కొన్నారు.

అన్యాయం జరిగిన భవన నిర్మాణ కార్మికులకు అండగా నిలుస్తున్న

- బిఆర్ టీయు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 26 ప్రజా తీర్పు

నియోజక వర్గంలోని"దుండిగల్ ఏరియా లోని డబల్ బెడ్ రూమ్ లో" సివిల్ కాంటాక్ట్ వర్కర్స్, కిరణ్ మేస్త్రి, షాహేన్షా, సహిల్, ముగ్గురు భవన నిర్మాణ కాంటాక్ట్ సివిల్ కాంటాక్ట్స్ వర్క్ గత కొన్ని నెలలు నుంచి డబల్ బెడ్ రూమ్ లో సివిల్ కాంటాక్ట్ పని చేసేవారూ... డబల్ బెడ్ రూమ్ లలో ఉన్న ఓనర్ లు పనిచేయించుకొని ఈ ముగ్గురు భవనిర్మాణ కార్మికులకు వేతనం మొత్తం 62,500/- రూపాయలు ఇవ్వాల్సి ఉండగా అవి ఇవ్వకుండా ఇబ్బంది పెడుతుండడం తో డబల్ బెడ్ రూమ్ లలో ఉన్న ఓనర్ లు నిర్లక్ష్యం వహిస్తూ ఆ వేతనం ఇవ్వకుండా ముగ్గురు కార్మికులను ఇబ్బంది పెట్టేవారు... వేతనం ఇవ్వాల్సి ఉండగా పలుమార్లు డబుల్ బెడ్ రూములలో ఉన్న ఓనర్లు పని చేయించుకుని వేతనం ఇవ్వకుండా ఎన్నిసార్లు అడిగిన భవన నిర్మాణ సివిల్ కాంటాక్ట్ వర్కర్ ల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ పట్టించుకోకపోవడంతో విసుగు చెందిన కార్మికులు తమకు తెలిసిన తోటి కార్మికుల ద్వారా మనకు ఎవరైతే న్యాయం చేస్తారో అని తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు... వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన డబల్ బెడ్ రూములలో ఉండే ఓనర్ ల వద్దకు బయలుదేరి వారితో పలుమార్లు చర్చించి ముగ్గురు కార్మికులకు రావాల్సిన వేతనం మొత్తం 62,500/- రూపాయలు ఇప్పించడం జరిగింది... సివిల్ కాంటాక్ట్ భవన నిర్మాణ కార్మికులు మాట్లాడుతూ ఈ రోజుల్లో కూడా కార్మికులకు న్యాయం చేయడం లో ముందుండి ఏ ఒక్కరికి అన్యాయం జరిగినా ఊరుకునే ప్రసక్తే లేదని, ప్రతి కార్మికునికి న్యాయం చేస్తున్న రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు...ఈ కార్యక్రమంలో సంతోష్ గౌడ్, జగన్, సుదర్శన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు..



గుండ్ల చెరువు కాలువకు ఆక్రమణల అడ్డంకి!

- అలైన్‌మెంట్ మార్చి శాశ్వత నిర్మాణాలు..
- చెరువుకు చేరని ఎస్సారెస్పీ నీరు

హుజురాబాద్,అక్టోబర్ 26 ప్రజాతీర్పు ప్రతినిధి

హుజురాబాద్ పట్టణంలోని గుండ్ల చెరువుకు నీరందించే ఎస్సారెస్పీ ఉపకాలువ ఆక్రమణలకు గురికావడంతో చెరువుకు నీరు చేరడం లేదని గుండ్ల చెరువు రక్షణ సమితి నాయకులు ప్రజావాణిలో సోమవారం ఫిర్యాదు చేశారు. సుమారు 100 ఎకరాల విస్తీర్ణం కలిగిన ఈ చెరువు కింద వందల ఎకరాల ఆయకట్టు ఉండగా, చేపల పెంపకంపై ఆధారపడి 250 ముదిరాజ్ కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నాయని తెలిపారు. ఎస్సారెస్పీ నుంచి వచ్చే 16ఏ ఉపకాలువను పలుచోట్ల ఆక్రమించడంతో పాటు అలైన్‌మెంట్ మార్చి ఇదే కాలువపై శాశ్వత నిర్మాణాలు చేపట్టారని, దీంతో సాగునీరు చెరువుకు చేరకుండా చిలుకవాగులోకి వెళుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు పట్టణంలోని పలు వార్డుల మురుగునీరు ఈ కాలువలో చేరడంతో నీరు కలుషితమై దుర్వాసన వెదజల్లి సమీప నివాసితులు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రెవెన్యూ నక్షా ఆధారంగా సర్వే చేసి ఆక్రమణలు తొలగించి నాలాను పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. మురుగునీరు ఇదే కాలువలో చేరకుండా ప్రత్యేక డ్రైనేజీ నిర్మించి, ఎస్సారెస్పీ వచ్చే సాగునీటిని గుండ్ల చెరువుకు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమితి నాయకులు సాయికృష్ణ, అభినయ్, పసుల స్వామి, రైతులు క్యాస రమేష్, కొలిపాక చిన్న, దేవుని సమ్మయ్య, రాజు, కిషోర్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి థాంగ్-టా పోటీల్లో రోహిత్ రెడ్డికి బంగారు పతకం

జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన ట్రినిటీ విద్యార్థి

కోరుట్ల అక్టోబర్ 26 ప్రజాతీర్పు



70వ ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి థాంగ్-టా (మార్షల్ ఆర్ట్స్) పోటీల్లో ట్రినిటీ -- ది స్కూల్ ఆఫ్ లెర్నింగ్ విద్యార్థి సుతారి రోహిత్ రెడ్డి బంగారు పతకం సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. అక్టోబర్ 17న హైదరాబాద్‌లోని షేక్‌పేట్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో నిర్వహించిన ఈ పోటీల్లో రోహిత్ రెడ్డి అద్భుత ప్రతిభ కనబరిచి ఈ ఘనత సాధించాడు.ఈ సందర్భంగా ట్రినిటీ విద్యాసంస్థల ఛైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి రోహిత్ రెడ్డిని అభినందించారు.విద్యతోపాటు క్రీడలకు సమాన ప్రాధాన్యతనిస్తూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి సంస్థ కృషి చేస్తుందని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ రత్నమాల బెహరా కూడా విద్యార్థిని అభినందించి,జాతీయస్థాయి పోటీల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.అక్టోబర్ 30 నుంచి నవంబర్ 4 వరకు న్యూఢిల్లీలోని త్యాగరాజ్ స్టేడియంలో జరగనున్న జాతీయస్థాయి పోటీల్లో రోహిత్ రెడ్డి పాల్గొననున్నాడు. విద్యార్థి విజయంపై పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.



పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం

ప్రజాతీర్పు, తెలంగాణ స్టేట్ క్రైమ్ బ్యూరో

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా నర్సంపేట పోలీస్ స్టేషన్‌లో గీతాంజలి పాఠశాల విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పోలీసుల విధులు, పోలీస్ శాఖ పనితీరు, నేరాల స్వభావం, నేరాల నియంత్రణకు తీసుకునే చర్యలు తదితర అంశాలపై అధికారులు వివరించారు. పోలీస్ వ్యవస్థ పనితీరును ప్రత్యక్షంగా తెలుసుకునేలా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఏసీపీ పి. రవీందర్ రెడ్డి, నర్సంపేట ఎస్‌హెచ్‌ఓ ఎం. శ్రీనివాస్, ఎస్ఐ ఎస్. రాజన్ బాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే ...

గ్రీవెన్స్ డే లో 21 ఫిర్యాదులు : ఎస్పీ మహేష్ బి.గితే.

(బుగ్గ కృష్ణమూర్తి శర్మ ప్రజాతీర్పు సిరిసిల్ల) , అక్టోబర్ 26



ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 21 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బిగితే మాట్లాడుతూ..... ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ పేర్కొన్నారు.



తాండూర్ గ్రామపంచాయతీలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

(రాంపెల్లి చంద్రశేఖర్, ప్రజా తీర్పు

తాండూర్ మండలం రిపోర్టర్) అక్టోబర్ 26

తాండూర్ మండలంలోని తాండూర్ గ్రామపంచాయతీ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను గ్రామ ప్రజలకు పంపిణీ చేశారు. గ్రామపంచాయతీ సర్పంచ్ ముడిమడుగుల సురేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తాండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ పెద్దబోయిన శంకర్, ఉపసర్పంచ్ కుమ్మరి సత్యనారాయణ, మాజీ మండల పరిషత్ అధ్యక్షులు సిరంగి శంకర్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ మోమిన్ అలీ, ప్రధాన కార్యదర్శి నవీన్ పటేల్, కార్యదర్శి ప్రభాకర్, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి మహేందర్, కార్యనిర్వాహక సభ్యులు పెద్దబోయిన రవి, వార్డు సభ్యులు పుల్లం శ్రీకాంత్, పురంశెట్టి అరుణ్ కుమార్, పెద్దబోయిన మహేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం.డి. ఈసా, జిధుల వేణు, మైనార్టీ నాయకులు గౌస్ భాయ్, దుర్గం శ్రీను, ఇందూరి సత్యం తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో ఎమ్మెల్యే జిఎంఆర్ భేటీ

సోదరుడి కుమారుడి నిశ్చితార్థానికి ఆహ్వానం


పటాన్ చేరు, అక్టోబరు 26 ప్రజాతీర్పు ప్రతినిధి



భారత రాష్ట్ర సమితి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు కేటీఆర్ ని సోమవారం ఉదయం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి జిఎంఆర్ మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఈ నెల 30వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించనున్న తన సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి కుమారుడు గూడెం సందీప్ రెడ్డి నిశ్చితార్థ వేడుకకు హాజరు కావాలని కేటీఆర్ ని ఎమ్మెల్యే జిఎంఆర్ ఆహ్వానించారు. అనంతరం విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని కేటీఆర్ కి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

క్రీడల్లో కేరళ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

కోరుట్ల అక్టోబర్ 26 ప్రజాతీర్పు



పాఠశాలకు చెందిన అబ్దుల్ ముజిల్ (10వ తరగతి) అండర్-17 కరాటే విభాగంలో మైనస్ 66 కేజీల కేటగిరీలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. కారుణ్యదీప్ అండర్-17 విభాగంలో 200 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయికి అర్హత సాధించాడు. అబ్దుల్ రెహమాన్ (9వ తరగతి) అండర్-14 విభాగంలో 100, 200, 400 మీటర్ల పరుగు పందెం పోటీల్లో ప్రథమ స్థానాలు సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు.అఫీరాఖానమ్ (8వ తరగతి) అండర్-17 కరాటే కుమిటే విభాగంలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది.విద్యార్థులు సాధించిన విజయాలపై పాఠశాల కరస్పాండెంట్ ఎం.ఏ. బారీ, ప్రిన్సిపల్ సెలెన్ బారీ, చైర్మన్ ఎం.ఏ. హాది హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ఇదే ప్రతిభను కనబరిచి పాఠశాలకు మరింత పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గోదావరి పుష్కరాల సీసీ రోడ్ల కోసం రూ. 5 కోట్ల నిధులు మంజూరు

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల, అక్టోబర్ 26 ప్రజాతీర్పు



వచ్చే 2027లో జరగనున్న గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని కోరుట్ల నియోజకవర్గంలోని పుష్కర ఘాట్లకు వెళ్లే సీసీ రోడ్ల నిర్మాణం కోసం తెలంగాణ ప్రభుత్వం రూ. 5 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు తెలిపారు.సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిధుల వివరాలను వెల్లడించారు. నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం మండలం ఎర్దండి గ్రామం నుంచి గోదావరి ఘాట్ వరకు సీసీ రోడ్డు నిర్మాణం కోసం రూ. 2 కోట్లు, మల్లాపూర్ మండలం వాల్గొండ గ్రామం నుంచి గోదావరి ఘాట్ వరకు సీసీ రోడ్డు నిర్మాణం కోసం రూ. 3 కోట్లు మంజూరయ్యాయని పేర్కొన్నారు. గత నెలలో నియోజకవర్గానికి పుష్కరాల నిమిత్తం మంజూరైన నిధులకు ఇవి అదనమని ఆయన స్పష్టం చేశారు. పుష్కరాల ఏర్పాట్ల కోసం రానున్న రోజుల్లో ప్రభుత్వం నుంచి మరిన్ని నిధులు రానున్నాయని గుర్తుచేశారు.కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు పంపిన ప్రతిపాదనల మేరకు ముఖ్యమంత్రి నీటిపారుదల శాఖ ద్వారా ఈ నిధులను విడుదల చేశారని తెలిపారు. పుష్కర పనులకు నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, ఇందుకు సహకరించిన పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)కు జువ్వాడి కృష్ణారావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

దుమాలలో మూడు ఇళ్లలో చోరీలు..

రంగంలోకి దిగిన పోలీసులు.

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 26 (ప్రజాతీర్పు):

ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామంలో దొంగలు బీభత్సం సృష్టించారు. తాళాలు వేసి ఉన్న మూడు ఇళ్లను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడటం స్థానికంగా కలకలం రేపింది.ఇళ్లలో ఎవరూ లేని సమయాన్ని అదునుగా చేసుకున్న దుండగులు తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించి దొంగతనాలకు పాల్పడినట్లు తెలుస్తోంది.

వరుస చోరీలతో కలవరం

ఒకే గ్రామంలో మూడు ఇళ్లలో చోరీలు జరగడంతో గ్రామస్తులు ఆందోళనకు గురవుతున్నారు. తమ ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లాలంటేనే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో పోలీసుల నిఘా పెంచి, రాత్రి వేళల్లో గస్తీ ముమ్మరం చేయాలని కోరుతున్నారు.

దర్యాప్తు చేపట్టిన పోలీసులు

చోరీల సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. మూడు ఇళ్లలో ఏయే వస్తువులు చోరీకి గురయ్యాయి, ఎంతమేర ఆస్తి నష్టం వాటిల్లిందనే వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఈ చోరీలకు పాల్పడిన దుండగులను గుర్తించేందుకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ఉద్యోగులను తక్షణమే రెగ్యులరైజేషన్ చేయాలి

- ఎన్ హెచ్ ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా డిమాండ్

నర్సంపేట రూరల్, అక్టోబర్ 26 ప్రజా తీర్పుప్రతినిధి:

వరంగల్ నగరంలోని పోచం మైదాన్ సర్కిల్ లో ఎన్ హెచ్ ఎం జేఏసీ ఆధ్వర్యంలో చేపడుతున్న నిరవధిక సమ్మెకు సోమవారం నాటికి 14వ రోజు చేరుకుంది. ఈ సందర్భంగా జేఏసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్.టీ.భరత్ కుమార్ మాట్లాడుతూ... తక్షణమే రెగ్యులరైజేషన్ చేయాలని, ఉద్యోగ భద్రత, హెల్త్ కార్డ్స్, హెల్త్ ఇన్సూరెన్స్, లోయాల్టీ బోనస్, మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు 180 రోజులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా , ఆర్ బి ఎస్ కే రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వలబోజు మోహన్, ఆర్ బి ఎస్ కే రాష్ట్ర ఆర్గనైజర్ డాక్టర్.గూండా. రవీందర్, డాక్టర్. దిలీప్ ,డాక్టర్ కిరణ్, డాక్టర్ హుస్సేన్, డాక్టర్. హరికృష్ణ ,డాక్టర్ సదానందం, డాక్టర్ మధు, డాక్టర్ ఐశ్వర్య , డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్ అర్చన, ఈవిన్ మేనేజర్ రవీందర్ ,డాక్టర్ సునీతా దేవి, నర్సంపేట పల్లె దవఖానడాక్టర్ శ్రవణ్ కుమార్, నర్సంపేట టీ హబ్ డాక్టర్ బిర్రు స్వప్న డిస్టిక్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ మేనేజర్ మేర్గు అనిల్ కుమార్ , ఫిజియోథెరపిస్టు పవన్, మెడికల్ సోషల్ వర్కర్ మండల లావణ్య, ఆడియో లాజిస్ట్ వనజ, ఆప్తోమెట్రిస్ట్ అమూల్య, ల్యాబ్ టెక్నీషియన్ మాధవి , సైకియాట్రిస్ట్ ప్రశాంత్, స్పెషల్ ఎడ్యుకేటర్ రమేష్ , నర్సింగ్ ఆఫీసర్స్ కళ్యాణి, మంజుల, సుమలత, అకౌంటెంట్ ఆచంట అభిషేక్, టీ.బి.డిపార్ట్మెంట్ రంజిత్ , రాకేష్, ఏ.ఎన్.ఎం.లు జ్యోతి ,సుల్తానా , పేనీన, రాజేశ్వరి, ప్రభావతి, అనిత ,శ్రీలత, ల్యాబ్ టెక్నీషియన్లు శోభ, మౌనిక, ఎం.ఎన్.ఓ. ఏకుల చిరంజీవి , బండి రాజేష్, విజయ నాయక్, కలవల్ల కుమార్ సపోర్టింగ్ స్టాఫ్ గౌస్ పాషా, రజియా మరియు తోటి ఉద్యోగులు పాల్గొన్నారు.

ఇల్లందు సింగరేణి ఏరియాలో ఘనంగా విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు--2026



(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు ఇల్లందు) అక్టోబర్ 26

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఏరియాలోని జీఎం కార్యాలయంలో సోమవారం విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు--2026 ప్రారంభమయ్యాయి. ఈ వారోత్సవాలు 26.10.2026 నుంచి 01.11.2026 వరకు నిర్వహించనున్నారు. ఈ సంవత్సరం "నిజాయితీతో సమృద్ధి" అనే నినాదంతో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఓ టు జీఎం శ్రీ జాకీర్ హుస్సేన్ పాల్గొని మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ విధులను నిజాయితీ, నిబద్ధతతో నిర్వర్తించాలని, కార్యాలయాల్లో విధి నిర్వహణ సమయంలో లంచం, అవినీతి, అక్రమాలకు దూరంగా ఉండాలని సూచించారు. అప్పగించిన పనులను సక్రమంగా పూర్తి చేస్తూ, సమయపాలన పాటించాలని, సంస్థ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా జేకే 5 ఓసీ, కోయగూడెం ఓసీ, వివిధ విభాగాలు, ఏరియా ఆసుపత్రి, జీఎం కార్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఉద్యోగులకు వివరించారు.ఈ కార్యక్రమంలో డీజీఎం (పర్సనల్) అజ్మీర తుకారాం, డీజీఎం (ఐఈడీ) ప్రభాకర్ రావు, డీజీఎం (యఫ్డఏ) నాగలక్ష్మి, సేఫ్టీ ఆఫీసర్ రామదాసు, ఏరియా సర్వే ఆఫీసర్ రామ్మూర్తి, అధికారి దిలీప్ కుమార్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ జి.సుధాకర్, సివిల్ అధికారి వినయ్ సాగర్, నరసింహారావు గుర్తింపు సంఘం పిట్ లచ్చిరం, ప్రాతినిధ్య సంఘం వైస్ ప్రెసిడెంట్ జె వెంకటేశ్వర్లు తదితర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో చికిత్స పొందుతున్న పి. జ్యోతి ని పరామర్శించిన బండి రమేష్

కూకట్పల్లి, అక్టోబర్ 26(ప్రజాతీర్పు)



సోమవారం బేగంపేటలోని వెల్నెస్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న బండి రమేష్ కార్యాలయ పీఏ పౌర్ణిమ తల్లి పి. జ్యోతి ని టీపీసీసీ ఉపాధ్యక్షులు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పరామర్శించారు. ఈ సందర్భంగా జ్యోతి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం వెల్నెస్ హాస్పిటల్ ఎండీ శ్రీకాంత్ గౌడ్ ని కలిసి, జ్యోతి కి అందిస్తున్న వైద్య చికిత్స ఆరోగ్య పరిస్థితికి సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, అరుణ్ గౌడ్, ఎజాజ్, శృంజిత్, కరుణాకర్, రమాదేవి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

శ్మశానం.. డంపింగ్ యార్డు మధ్య క్రీడా ప్రాంగణమా?

- రేచినిలో స్థల ఎంపికపై యువత అభ్యంతరం.. పల్లె ప్రకృతి వనం స్థలంలో ఏర్పాటు చేయాలని డిమాండ్
- సర్పంచ్‌కు వినతిపత్రం అందజేసిన యువత

(రాంపెల్లి చంద్రశేఖర్ ప్రజా తీర్పు తాండూర్ మండలం రిపోర్టర్) అక్టోబర్ 26



యువతను చెడు వ్యసనాలకు దూరంగా ఉంచడంతో పాటు శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసాన్ని పెంపొందించేందుకు క్రీడా మైదానాలు ఎంతో అవసరమని, అయితే రేచిని గ్రామంలో క్రీడా ప్రాంగణం కోసం ఎంపిక చేసిన స్థలంపై పునరాలోచన చేయాలని గ్రామ యువత, ప్రజలు కోరుతున్నారు.రేచిని గ్రామానికి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలోని సుద్దోడ్ల ప్రాంతంలో ఒకవైపు శ్మశానవాటిక, మరోవైపు చెత్త డంపింగ్ యార్డు ఉన్న ప్రాంతంలో తెలంగాణ క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేయడంపై యువత అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. గ్రామానికి దూరంగా ఉండటంతో పాటు చుట్టుపక్కల పరిస్థితుల కారణంగా విద్యార్థులు, యువత క్రీడా ప్రాంగణాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవడంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు.క్రీడా ప్రాంగణం అంటే కేవలం స్థలాన్ని కేటాయించి బోర్డు ఏర్పాటు చేయడం కాకుండా, విద్యార్థులు, యువత సురక్షితంగా, స్వేచ్ఛగా ఆటలు ఆడుకునేలా అనుకూలమైన వాతావరణం, కనీస సౌకర్యాలు ఉండాలని కోరుతున్నారు. యువతను క్రీడల వైపు ప్రోత్సహించాల్సిన సమయంలో గ్రామానికి దూరంగా ఉన్న ప్రస్తుత స్థలాన్ని ఎంపిక చేయడంపై అధికారులు మరోసారి పరిశీలన చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

పల్లె ప్రకృతి వనం స్థలంలో మైదానం ఏర్పాటు చేయాలి

గ్రామానికి సమీపంలో ఉన్న పల్లె ప్రకృతి వనం స్థలాన్ని క్రీడా మైదానంగా అభివృద్ధి చేయాలని రేచిని యువత ప్రతిపాదిస్తోంది. ప్రస్తుతం క్రీడా ప్రాంగణంగా కేటాయించిన స్థలాన్ని పల్లె ప్రకృతి వనంగా అభివృద్ధి చేయవచ్చని సూచిస్తున్నారు. అవసరమైతే గ్రామ యువత అంతా కలిసి మొక్కలు నాటి వనాన్ని అభివృద్ధి చేసేందుకు తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ విషయంపై గ్రామ యువత సర్పంచ్‌ను కలిసి వినతిపత్రం అందజేసింది. క్రీడా ప్రాంగణం స్థలాన్ని పునఃపరిశీలించి, గ్రామానికి సమీపంలోని అనువైన స్థలంలో ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో కోరారు.అధికారులు క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించి, విద్యార్థులు, యువతకు అందుబాటులో ఉండే ప్రాంతంలో క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేయాలని గ్రామ యువత, ప్రజలు కోరుతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి సమస్యకు పరిష్కారం చూపాలని వారు డిమాండ్ చేశారు.



ప్రజల రక్షణే పోలీసుల ప్రథమ కర్తవ్యం.. అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

- అమర కానిస్టేబుల్ గుజ్జెటి మహేష్‌కు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సీపీ గౌస్ ఆలం ఘన నివాళులు

(జక్కుల శ్రీకాంత్, ప్రజాతీర్పు ప్రతినిధి) కరీంనగర్, అక్టోబర్ 26:

ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు అందిస్తున్న సేవలు అభినందనీయమని ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు సమాజానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు.పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా గంగాధర పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన అమర కానిస్టేబుల్ గుజ్జెటి మహేష్ విగ్రహానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, ఏసీపీ విజయ్‌కుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మహేష్ కుటుంబ సభ్యులను సత్కరించి, వారి త్యాగాన్ని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా పోలీసు వ్యవస్థ సేవలను ప్రస్తావిస్తూ.. ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణ, నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారని అధికారులు వివరించారు. ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ ప్రజల భద్రత కోసం పోలీసులు చేస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ గుర్తించాలని సూచించారు.విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన అమర పోలీసుల స్ఫూర్తితో ప్రస్తుత సిబ్బంది మరింత నిబద్ధతతో పనిచేయాలని, విద్యార్థులు, ప్రజలు పోలీసులకు సహకరిస్తూ సమాజంలో శాంతియుత వాతావరణం నెలకొనేలా బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. అమర కానిస్టేబుల్ గుజ్జెటి మహేష్ సేవలు, త్యాగం భావితరాలకు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



నాగ్సాన్‌పల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఉచిత అల్పాహార పథకం ప్రారంభం

పాపన్నపేట/మెదక్, అక్టోబర్ 26 (ప్రజా తీర్పు ప్రతినిధి)

మెదక్ జిల్లా పాపన్నపేట మండల పరిధిలోని నాగ్సాన్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రభుత్వ ఉచిత అల్పాహార పథకాన్ని ఘనంగా ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ దండెం సుశీల దుర్గయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, ఉపసర్పంచ్ ఎండీ సిరాజ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం, ఉదయం పూట పాఠశాలకు వచ్చే పిల్లలు ఆకలితో ఇబ్బంది పడకుండా చూడటం, చదువుపై మరింత ఏకాగ్రత పెంపొందించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. విద్యార్థులకు అల్పాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు పాఠశాలల్లో హాజరు శాతం పెరిగేందుకు, విద్యాభ్యాసం పట్ల ఆసక్తి పెంపొందేందుకు దోహదపడుతుందని తెలిపారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం చేపడుతున్న ఇటువంటి సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన పోషకాహారం అందించడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తుంగతుర్తి రవి జన్మదిన వేడుకలు

- శుభాకాంక్షలతో ముంచెత్తిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు.
- కేక్ కట్ చేసి ఘనంగా సన్మానించిన పార్టీ శ్రేణులు.
- పూలబొకేలకు బదులుగా నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్ల అందజేత.

మేడిపల్లి, అక్టోబర్ 26 ప్రజాతీర్పు):



మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఆర్‌వీ ఫౌండేషన్‌కు చెందిన తుంగతుర్తి రవి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వ్యాపార ప్రముఖులు, అభిమానులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ వేడుకల్లో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు మహేష్ గౌడ్‌తో పాటు జిల్లా కమిటీ సభ్యులు, వివిధ డివిజన్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, వ్యాపార ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తుంగతుర్తి రవిని ఘనంగా సన్మానించి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తుంగతుర్తి రవి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. రాజకీయ, వ్యాపార రంగాల్లో మరింత ఉన్నత స్థాయికి ఎదగడంతో పాటు ప్రజాసేవలో తనదైన ముద్ర వేయాలని అభిలషించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, సమాజానికి మరిన్ని సేవలు అందించాలని కోరారు. నోటు పుస్తకాలు, పెన్నులతో వినూత్నంగా శుభాకాంక్షలు. తన జన్మదినం సందర్భంగా పూలబొకేలు, ఇతర బహుమతులకు బదులుగా విద్యార్థులకు ఉపయోగపడే నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు అందించాలని తుంగతుర్తి రవి చేసిన విజ్ఞప్తికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల నుంచి మంచి స్పందన లభించింది. ఆయన కోరిక మేరకు పలువురు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లను బహుమతులుగా అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన వేడుకలను సామాజిక ప్రయోజనంతో ముడిపెట్టే ఈ ఆలోచనను పలువురు అభినందించారు.

ప్రతి ఒక్కరికీ రుణపడి ఉంటా: తుంగతుర్తి రవి.

అనంతరం తుంగతుర్తి రవి మాట్లాడుతూ తన జన్మదినం సందర్భంగా ప్రత్యక్షంగా కలిసి, ఫోన్ల ద్వారా, సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్‌తో పాటు రాష్ట్ర, జిల్లా, డివిజన్ స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తనపై చూపిన ప్రేమాభిమానాలను ఎప్పటికీ మరువలేనని పేర్కొన్నారు.తన విజ్ఞప్తిని గౌరవించి నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లను బహుమతులుగా అందించిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మేడిపల్లి ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల ఆదరాభిమానాలే తనకు కొండంత బలమని, వారి నమ్మకాన్ని నిలబెట్టుకునేలా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానని తుంగతుర్తి రవి పేర్కొన్నారు. తన జన్మదినాన్ని ఇంత ఘనంగా నిర్వహించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

భార్య హత్య కేసులో 24 గంటల్లో నిందితుడి అరెస్ట్

- పర్వతగిరి మండలంలో ఘటన.. ప్రమాదంగా చిత్రీకరించేందుకు భర్త విఫలయత్నం
- వివాహేతర సంబంధం విషయంలో భార్యాభర్తల మధ్య గొడవే కారణమని పోలీసుల వెల్లడి

ప్రజాతీర్పు, తెలంగాణ స్టేట్ క్రైమ్ బ్యూరో



వరంగల్ జిల్లాలోని పర్వతగిరి మండలం హర్జాతండా పరిధిలో భార్య హత్యకు గురైన ఘటనలో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల ప్రకటన ప్రకారం, భార్యను హత్య చేసి ఆ ఘటనను రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించేందుకు నిందితుడు ప్రయత్నించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఘటన జరిగిన 24 గంటల్లోనే నిందితుడిని చింతనెక్కొండ సమీపంలో పట్టుకుని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు. పోలీసుల వివరాల ప్రకారం.. హర్జాతండాకు చెందిన పాల్తియ బాలు (63), ఆయన భార్య పాల్తియ పూలమ్మ (53) వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నారు. వీరికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉండగా, ముగ్గురికీ వివాహాలు అయ్యాయి. పిల్లలు ఉద్యోగరీత్యా హైదరాబాద్‌లో ఉంటున్నారు. గత పదేళ్లుగా బాలు మరో మహిళతో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడనే విషయమై భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరిగేవని పోలీసులు తెలిపారు. దసరా పండుగకు ముందు కుటుంబ కార్యక్రమం కోసం కుమారుడు నవీన్ తన తల్లి పూలమ్మను హర్జాతండాకు తీసుకొచ్చాడు. అక్టోబర్ 24న వివాహేతర సంబంధం విషయమై భార్యాభర్తల మధ్య మరోసారి వివాదం జరిగినట్లు పోలీసుల ప్రకటనలో పేర్కొన్నారు. అక్టోబర్ 24న రాత్రి సుమారు 7 గంటల సమయంలో బాలు తన భార్య గొంతు నులిమి, టవల్‌తో మెడకు ఉరివేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అనంతరం ఆమె మరణించినట్లు భావించి, ఘటనను రోడ్డు ప్రమాదంగా చూపించాలని ప్రయత్నించినట్లు పోలీసులు తెలిపారు. భార్యను ద్విచక్రవాహనంపై కూర్చోబెట్టి, హర్జాతండా నుంచి సుమారు కిలోమీటరు దూరంలోని లాల్‌తండా సమీపంలో ఉన్న వ్యవసాయ భూమి వద్దకు తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. అక్కడ మోటార్‌సైకిల్‌ను రోడ్డుపై పడేసినట్లు, భార్యలో కదలిక కనిపించడంతో ఆమె ఇంకా బతికే ఉందని అనుమానించి మరోసారి గొంతు నులిమి, తలను రోడ్డుకు కొట్టినట్లు పోలీసులు వెల్లడించారు. అనుమానం రాకుండా ఉండేందుకు తన కుడి కన్ను కింద రాయితో గాయపరుచుకున్నాడని, దుస్తులు మరియు ఘటనలో ఉపయోగించినట్లు పేర్కొన్న టవల్‌ను కవర్‌లో పెట్టుకున్నాడని పోలీసులు తెలిపారు. ఈ కేసులో నిందితుడు పాల్తియ బాలును చింతనెక్కొండ సమీపంలో అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసి అనంతరం రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు పేర్కొన్నారు.



నాగోల్ లో ఏఐ చిరుత పులి ఫేక్ ఫోటో కలకలం

నకిలీ చిత్రంతో ప్రజల్లో భయాందోళనలు, వ్యక్తి అరెస్ట్.

మేడిపల్లి, ఉప్పల్ జోన్, అక్టోబర్ 26, (ప్రజాతీర్పు)

నాగోల్‌లోని ఫాతుల్లగూడ, భాష్యం పాఠశాల సమీపంలో చిరుతపులి సంచరిస్తోందంటూ కృత్రిమ మేధస్సు (ఏఐ)తో నకిలీ చిత్రాన్ని సృష్టించి ప్రచారం చేసిన సచిన్ అనే వ్యక్తిని అటవీ శాఖ అధికారులు, నాగోల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సమాచారం అందుకున్న ఉప్పల్, హయత్‌నగర్ అటవీ రేంజ్ అధికారులు ఘటనా స్థలంలో తనిఖీలు చేపట్టగా, చిరుత సంచరించిన ఆనవాళ్లు కనిపించలేదు. విచారణలో చాట్‌జీపీటీ ద్వారా నకిలీ చిత్రాన్ని సృష్టించి ప్రచారం చేసినట్లు వెల్లడైంది. కర్ణాటకకు చెందిన సచిన్ నాగోల్‌లో క్యాటరింగ్ పనులు చేస్తున్నట్లు, మద్యం మత్తులో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ప్రజల్లో భయాందోళనలు సృష్టించడం, ప్రభుత్వ విధులకు ఆటంకం కలిగించిన నేపథ్యంలో బీఎన్ఎస్ కింద కేసు నమోదు చేసినట్లు సమాచారం. ఏఐతో నకిలీ చిత్రాలు, తప్పుడు సమాచారాన్ని సృష్టించి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయవద్దని, ధృవీకరించని వార్తలను నమ్మవద్దని ఉప్పల్ రేంజ్ అటవీ శాఖ అధికారులు ప్రజలకు సూచించారు.

మానవత్వం చాటుకున్న దామర ఎస్సై వీరభద్రరావు

- రోడ్డు పక్కన జీవిస్తున్న వృద్ధురాలికి చేయూత
- నిత్యావసర వస్తువులు, రూ.3 వేల నగదు అందజేత

ప్రజాతీర్పు, తెలంగాణ స్టేట్ క్రైమ్ బ్యూరో



రోడ్డు పక్కన జీవనం సాగిస్తున్న ఓ వృద్ధురాలికి దామెర ఎస్సై ఈ. వీరభద్రరావు సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. సింగరాజుపల్లి గ్రామంలో రాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో రోడ్డు పక్కన పడుకుని ఉన్న వృద్ధురాలిని గమనించిన ఎస్సై, మరుసటి రోజు ఉదయం ఆమె వద్దకు వెళ్లి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వృద్ధురాలికి బెడ్‌షీట్లు, టవల్స్, పండ్లు, నిత్యావసర వస్తువులతో పాటు రూ.3,000 నగదును అందజేశారు. ఆమెకు వైద్య చికిత్స అవసరమైతే సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. కొన్నేళ్లుగా రోడ్డు పక్కనే జీవిస్తున్న వృద్ధురాలికి ఎస్సై సహాయం అందించడంపై స్థానిక మహిళలు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. విధి నిర్వహణతో పాటు సామాజిక సేవలోనూ పోలీసులు చూపుతున్న చొరవను అభినందించారు.

దీపావళి బాణాసంచా దుకాణాలకు అనుమతులు..

- నవంబర్ 2లోపు దరఖాస్తు చేసుకోండి..
- వ్యాపారులు అవసరమైన ధ్రువపత్రాలు సమర్పించాలి
- రూ.800 ప్రభుత్వ ఖజానా చలాన్ తప్పనిసరి

ప్రజాతీర్పు, తెలంగాణ స్టేట్ క్రైమ్ బ్యూరో



దీపావళి పండుగ సందర్భంగా తాత్కాలిక బాణాసంచా విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేయాలనుకునే వ్యాపారులు అనుమతుల కోసం నవంబర్ 2, 2026లోపు దరఖాస్తు చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ సూచించారు. పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తులను సంబంధిత డీసీపీ కార్యాలయంలో సమర్పించాలని ఆమె తెలిపారు. బాణాసంచా విక్రయ కేంద్రాల అనుమతుల కోసం దరఖాస్తు చేసుకునే వారు కింది పత్రాలను జతచేయాలి.అగ్నిమాపక శాఖ జారీ చేసిన నిరభ్యంతర పత్రం స్థల యజమాని లేదా సంబంధిత ప్రభుత్వ అధికారి అనుమతి పత్రం. జీఎస్టీ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్. గతంలో లైసెన్స్ పొందినట్లయితే దాని ప్రతిని. అవసరమైన చోట్ల పక్క స్థలాల యజమానుల అనుమతి పత్రాలు– స్థలానికి సంబంధించిన సైట్ ప్లాన్ బ్లూప్రింట్.స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆధాలత్ శాఖలో ప్రభుత్వ ఖజానాకు రూ.800 చెల్లించిన బ్యాంక్ చలాన్. సమర్పించిన దరఖాస్తులను పరిశీలించిన అనంతరం సంబంధిత డీసీపీ స్థాయి అధికారులు నిబంధనల ప్రకారం అనుమతులు జారీ చేస్తారని పోలీస్ కమిషనర్ వెల్లడించారు. తాత్కాలిక బాణాసంచా విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసుకునే వారు ముందుగానే అనుమతులు పొందాలని సూచించారు. ఎలాంటి అనుమతులు లేకుండా బాణాసంచా విక్రయాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.



సీఎం ఇంటి ముట్టడికి యత్నం.. ఉద్యమకారుల అరెస్ట్

(జక్కుల శ్రీకాంత్, ప్రజా తీర్పు ప్రతినిధి) అక్టోబర్ 26

కరీంనగర్: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఇంటి ముట్టడికి పిలుపునివ్వడంతో కరీంనగర్‌లో ఫోరం నాయకులు, కార్యకర్తలను రెండో పట్టణ పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అరెస్టులతో ఉద్యమాలను అడ్డుకోలేరని, తమ హక్కులు సాధించే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఫోరం నగర అధ్యక్షుడు గొడిశల రమేశ్ మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం గతంలో ఉద్యమం చేసిన తాము, హక్కుల సాధన కోసం మరోసారి పోరాడుతున్నామని తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి బొల్లం లింగమూర్తి మాట్లాడుతూ అరెస్టులకు భయపడకుండా ఉద్యమాన్ని కొనసాగిస్తామని పేర్కొన్నారు.అరెస్టయిన వారిలో గొడిశల రమేశ్, బొల్లం లింగమూర్తి, పొన్నం శ్రీధర్ గౌడ్, మంద వెంకన్నతో పాటు ప్రసాద్, మధునయ్య, కోరేపు సుధాకర్, లింగంపల్లి సత్యనారాయణ, కొలిపాక శ్రీనివాస్, బోయినపల్లి అంజనరావు, మెరుగు రవి, తోట రాకేశ్, పల్లె నారాయణ, ఓంకార్ తదితరులు ఉన్నారు. మహిళా నాయకులు వొగేటి బిందు, కారంగుల సుజాత, గడ్డం లత, ఉప్పరి శారద, మెరుగు పద్మ, కొరివి పద్మ, అనబోయిన రజితలను కూడా పోలీసులు అరెస్ట్ చేశారు.

ఇద్దులాపూర్‌లో వాటర్ ట్యాంక్.. మాల సంఘం కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని ఎంపీకి విజ్ఞప్తి

- గతంలో ఇచ్చిన వినతిపత్రాలను మరోసారి గుర్తుచేసిన సర్పంచ్ మామిడి లత అశోక్

మంథని, అక్టోబర్ 26 (ప్రజాతీర్పు)



పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీ కృష్ణను సోమవారం మంథని పట్టణంలో కాల్వశ్రీరాంపూర్ మండలం ఇద్దులాపూర్ గ్రామ సర్పంచ్ మామిడి లత అశోక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలో వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయడంతో పాటు మాల సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సహకరించాలని ఎంపీని కోరారు. ఈ రెండు అంశాలకు సంబంధించి గతంలోనే వినతిపత్రాలు అందజేసినట్లు ఎంపీకి గుర్తుచేస్తూ, గ్రామ ప్రజల అవసరాలను మరోసారి ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఇద్దులాపూర్ గ్రామంలో రాబోయే రోజుల్లో తాగునీటి సమస్య తలెత్తే అవకాశం ఉన్నందున, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా వాటర్ ట్యాంక్ మంజూరు చేయాలని సర్పంచ్ విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా గ్రామంలోని మాల సంఘం సభ్యులకు సమావేశాలు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు అనువుగా కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అవసరమైన సహకారం అందించాలని కోరారు. గతంలో ఈ సమస్యల పరిష్కారం కోసం వినతిపత్రాలు సమర్పించినప్పటికీ, మరోసారి ఎంపీని కలిసి వాటి ఆవశ్యకతను వివరించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సర్పంచ్ మామిడి లత అశోక్ విజ్ఞప్తులపై ఎంపీ గడ్డం వంశీ కృష్ణ సానుకూలంగా స్పందించారు. వాటర్ ట్యాంక్, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సంబంధించి అవసరమైన ఎస్టిమేషన్ కాపీని త్వరగా పంపించాలని సూచించారు. గ్రామ అభివృద్ధికి సంబంధించిన ఈ రెండు అంశాలపై ఎంపీ సానుకూలంగా స్పందించడంతో సర్పంచ్, ఎంపీ వంశీకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజల తాగునీటి సమస్య పరిష్కారంతో పాటు మాల సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సహకరించాలని కోరారు.




వాల్మీకి మహర్షికి సీపీ గౌష్ ఆలం ఘన నివాళులు

- సత్యం, ధర్మం, నైతిక విలువలకు వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శం

(ఇమ్రాన్ జోహ్రి, ప్రజాతీర్పు, కరీంనగర్) అక్టోబర్ 26

మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకుని కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సోమవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఐపీఎస్, వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ, మహర్షి వాల్మీకి మానవాళికి సత్యం, ధర్మం, నైతిక విలువలను బోధించారని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గం సమాజానికి ఎల్లప్పుడూ ఆదర్శనీయమని, ఆయన బోధనలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ అధికారులు, సిబ్బంది పాల్గొని వాల్మీకి మహర్షి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.



దళితులపై దాడులు చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి

మెదక్, అక్టోబర్ 26,(ప్రజా తీర్పు ప్రతినిధి):

జిల్లాలో దళితులపై దాడులకు పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేసి, బాధితులకు న్యాయం చేయాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. అట్రాసిటీ కేసుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పోలీసులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం అదనపు కలెక్టర్ మెంచు నగేష్‌కు కేవీపీఎస్ ప్రతినిధులు ఎం. అడివయ్య, కె. మల్లేశం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎం. అడివయ్య మాట్లాడుతూ బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా నవాబుపేట, కుచారం, కోనాయిపల్లి, కిష్టాపూర్ గ్రామాల్లో దళితులపై దాడులు జరిగినట్లు ఆరోపించారు. ఘటనలు జరిగి వారం రోజులు గడుస్తున్నా నిందితులను అరెస్ట్ చేయలేదని, బాధితులపైనే కౌంటర్ కేసులు నమోదు చేశారని విమర్శించారునవాబుపేటలో అక్టోబర్ 18న దళితులు ఫిర్యాదు చేసినప్పటికీ 25వ తేదీ వరకు కేసు నమోదు చేయలేదని, నిందితుల ఫిర్యాదుపై మాత్రం 24 గంటల్లో కేసు నమోదు చేశారని ఆరోపించారు.నవాబుపేట, కోనాయిపల్లి గ్రామాల్లో దళితులపై దాడులకు సంబంధించి నిందితులను అరెస్ట్ చేయడంలో నిర్లక్ష్యం వహించిన ఎస్ఐలపై చర్యలు తీసుకోవాలని, వారిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. బాధితులకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు నిందితులకు అండగా నిలుస్తున్నారని ఆరోపించారు. దాడులకు పాల్పడిన వారిని తక్షణమే అరెస్ట్ చేయకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



సురక్షిత బాల్యమే లక్ష్యం.. పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన

జిల్లావ్యాప్తంగా అక్టోబర్ 31 వరకు ప్రత్యేక ప్రచారం

(జక్కుల శ్రీకాంత్ ప్రజా తీర్పు ప్రతినిధి) అక్టోబర్ 26

కరీంనగర్: బాలలపై లైంగిక నేరాల నివారణ, వారి హక్కుల పరిరక్షణ లక్ష్యంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో 'సురక్షిత్ బచ్పన్ అభియాన్'లో భాగంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అక్టోబర్ 26 నుంచి 31 వరకు జిల్లావ్యాప్తంగా పాఠశాలల్లో న్యాయ విజ్ఞాన సదస్సులు చేపడుతున్నారు. ఇందులో భాగంగా తీగలగుట్టపల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు.జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల మార్గదర్శకాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్. శివకుమార్ అనుమతితో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి యశ్వంత్ సింగ్ తెలిపారు.సదస్సులో న్యాయవాదులు ఏ. కిరణ్‌కుమార్, సీహెచ్. చంద్రప్రకాష్ రెడ్డి, పి. రంగయ్య బాలలపై లైంగిక నేరాల నుంచి రక్షణ చట్టం (పోక్సో)-2012పై విద్యార్థులకు వివరించారు. వేధింపులను గుర్తించడం, అనుచిత ప్రవర్తన ఎదురైనప్పుడు అప్రమత్తంగా ఉండటం, ఘటనలను తల్లిదండ్రులు లేదా విశ్వసనీయ పెద్దలకు తెలియజేయడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. బాధిత బాలలకు చట్టం కల్పించే రక్షణ, ఉచిత న్యాయ సహాయ సేవలను వివరించారు.వేధింపులు ఎదురైతే భయపడకుండా సహాయం పొందాలని, పిల్లలు తమ సమస్యలను నిర్భయంగా వెల్లడించే వాతావరణాన్ని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కల్పించాలని సూచించారు. బాలల హక్కులపై అవగాహన పెంపొందించి, లైంగిక నేరాల నివారణకు సామాజిక చైతన్యం తీసుకురావడమే ప్రచార లక్ష్యమని యశ్వంత్ సింగ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కరుణశ్రీ, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ దూస మమత, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటు హక్కు పరిరక్షణే.. ప్రజాస్వామ్యానికి రక్షణ!

- 'ఓట్ బచావో -- దేశ్ బచావో' ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి.
- ఓటు హక్కు పరిరక్షణపై కాంగ్రెస్ శ్రేణులకు దిశానిర్దేశం.
- ఏఐసీసీ అబ్జర్వర్ మోహన్ కుమార మంగళం.
- తోటకూర వజ్రేష్ యాదవ్ అధ్యక్షతన జిల్లా స్థాయి విలేకరుల సమావేశం.



మేడిపల్లి , అక్టోబర్ 26 (ప్రజాతీర్పు):

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకమని, ప్రతి పౌరుడి ఓటు హక్కును పరిరక్షించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన 'ఓట్ బచావో -- దేశ్ బచావో' ప్రచార కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఏఐసీసీ అబ్జర్వర్ మోహన్ కుమార మంగళం పిలుపునిచ్చారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) ఆదేశాల మేరకు సోమవారం బోడుప్పల్‌లోని పీఎంజీ గ్రాండ్‌లో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అధ్యక్షతన జిల్లా స్థాయి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మోహన్ కుమార మంగళం 'ఓట్ బచావో -- దేశ్ బచావో' ప్రచార కార్యక్రమం లక్ష్యాలను వివరించారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేయాలని, ప్రతి అర్హుడైన పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఓటర్ల హక్కుల పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల బలోపేతం కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా ప్రజల్లోకి తీసుకెళ్లే అంశాలపై చర్చించారు. పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తూ ఓటు హక్కు ప్రాధాన్యతపై విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని సమావేశంలో ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొల్లాన్ హనుమంత్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు భూపతి రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ డివిజన్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి కరీంనగర్ ఎస్టీ మోర్చా జిల్లా నూతన కార్యవర్గం



(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్ అక్టోబర్ 26)

భారతీయ జనతా పార్టీ ఎస్టి మోర్చా కరీంనగర్ జిల్లా శాఖ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ మేరకు ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షుడు రమావత్ శ్రీనివాస్ నాయక్ సోమవారం జిల్లా కార్యవర్గ ప్రకటన విడుదల చేశారు. ఉపాధ్యక్షులుగా బిజిలి సారయ్య,మాలోతు శ్రీనివాస్ నాయక్ ,లావుడ్య తిరుపతి నాయక్, బిజిలి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా విస్లావత్ శ్రీనివాస్ నాయక్,మొగిలి శ్రీనివాస్ లను ప్రకటించారు. అలాగే కార్యదర్శులుగా బానోతు శివ, గుగులోత్ శ్రీకాంత్, లకావత్ శేఖర్ కట్ల సంపత్ ,మీడియా కన్వీనర్ గా గుగులోత్ వంశీ,సోషల్ మీడియా కన్వీనర్ గామాలోత్ దీక్షిత్ ,ఐటి కన్వీనర్ గా మానుపాటి కుమార్,ఆఫీస్ సెక్రటరీ గా భూక్య హరి మన్ కీబాత్ కన్వీనర్ గా బిజిలి కిషన్ కార్యవర్గ సభ్యులుగా లావుడ్య బిక్షపతి ,ఇస్లావత్ రవి కెమసారం స్వామి లావుడ్య సోమన్న కున్సోత్ శ్రీనివాస్ లు నియమితులయ్యారు. నూతనంగా నియమితులైన జిల్లా కార్యవర్గ సభ్యులందరూ జిల్లాలో ఎస్టీ మోర్చా, బిజెపి బలోపేతానికి తగిన కృషి చేసి కేంద్ర ప్రభుత్వ పథకాలను అభివృద్ధిని , ప్రధాని నరేంద్ర మోడీ దేశ అభ్యున్నతి కోసం చేస్తున్న నిరంతర కృషిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లడానికి తగిన కృషి చేయాలని జిల్లా అధ్యక్షులు రమావత్ శ్రీనివాస్ ఈ సందర్భంగా సూచించారు.



మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన వరంగల్ సిపి

ప్రజాతీర్పు, తెలంగాణ స్టేట్ క్రైమ్ బ్యూరో

మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో మహర్షి వాల్మీకి చిత్రపటానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత, ఐపీఎస్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మహర్షి వాల్మీకి రచించిన రామాయణం సమాజానికి ధర్మం, సత్యం, న్యాయం, మానవీయ విలువలను బోధిస్తుందని, ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎఆర్ అదనపు డీసీపీలు వి.శ్రీనివాస్, సురేష్, స్పెషల్ బ్రాంచి ఏసీపీ మదుసుధన్, హన్మకొండ ఏసీపీ నరసింహారావు, సిసిఎస్ ఏసీపీ సదయ్య, ఎఆర్ ఏసీపీలు సుదీంద్ర, నాగయ్య, అంతయ్య, ఆర్ఐలు స్పర్జన్ రాజ్, సతీష్, శ్రీధర్, చంద్రశేఖర్ తో పాటు ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



మాసాయిపేట మండల కేంద్రంలో పెరుగుతున్న ఫిర్యాదుదారులు ప్రజావాణిలో రెండు దరఖాస్తులు

(వంజరపు ఎల్లం ప్రజా తీర్పు ప్రతినిధి మాసాయిపేట్) అక్టోబర్ 26

మెదక్ జిల్లా మాసాయిపేట మండల కేంద్రంలో సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో అందరూ మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. అందులో రెండు అప్లికేషన్ రెవిన్యూ కార్యాలయమునకు రావడం జరిగింది. నీరుడు కుమార్ తండ్రి పోచయ్య గ్రామం హకింపేట అత్యంత భూమి సర్వే నెంబర్ 70 లో గల మూడు ఎకరాల 15 గంటలకు గల భూమికి. పోతన శెట్టిపల్లి గ్రామ శివారులోని హెపాల్ లైఫ్ సైన్స్ కంపెనీ నిలుపుదల చేయాలని గ్రామ ప్రజలు ఫిర్యాదు ఇట్టి కంపెనీ వల్ల భూగర్భ జలాలు కలుషితమైన ప్రమాదం ఉండడం వల్ల పర్యావరణానికి నష్టం కలిగే అవకాశం ఉందని గ్రామ ప్రజలు ఈ కంపెనీని నిలుపుదల చేయాలని కోరుతున్నారు. ఈ రెండు దరఖాస్తులను ఎంపీ ఓ నరేష్ స్వీకరించి సంబంధిత అధికారులకు పంపిస్తామని ఫిర్యాదులకు హామీ ఇచ్చారు.



మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ

మంథని, అక్టోబర్ 26 (ప్రజాతీర్పు)

పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ సోమవారం మంథని పట్టణంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సీనియర్ జర్నలిస్ట్, పెద్దపల్లి జిల్లా ఎథిక్స్ కమిటీ చైర్మన్, మంథని ఆంధ్రజ్యోతి ఇన్‌చార్జి పోతరాజు సమ్మయ్య తల్లి వెంకటమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, సీనియర్ జర్నలిస్ట్ పెండ్యాల రామకుమార్ తండ్రి తిరుమలయ్య కూడా ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎంపీ వంశీ కృష్ణ వారి నివాసాలకు వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వెంకటమ్మ చిత్రపటం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించి, ఆమె మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులు పోతరాజు శ్రీనివాస్, వెంకటేష్, వెంకటలక్ష్మి, తిరుమల, స్వప్నలను పరామర్శించి ధైర్యంగా ఉండాలని సూచించారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గోదావరిఖని ఏసిపి మడత రమేష్, మంథని పాత్రికేయుల బృందం కూడా కుటుంబాలను పరామర్శించి సంతాపం తెలిపింది. వారి వెంట కాంగ్రెస్ నాయకులు, జాతీయ మాల మహానాడు పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పాల పోచ మల్లయ్య, మాల సంఘం నాయకుడు ఎడ్ల కిష్టయ్య ఉన్నారు.

విద్యాభివృద్ధి కోసం అంబేద్కర్ చేసిన కృషిని వెలకట్టలేనిది

- అంబేద్కర్ ఆశయాలు,సేవలను స్మరించుకున్న సామాజిక సేవా కార్యకర్తలు

(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్)అక్టోబర్26



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ నామస్మరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.సామాజిక సేవా కార్యకర్తల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు,మండల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొని అంబేద్కర్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎడమల భోజేందర్ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం అంబేద్కర్ సమాజానికి చేసిన సేవలు,ఆయన ఆశయాలు, ఆలోచనలు, త్యాగాలను స్మరించుకున్నారు.సమాజంలో సమానత్వం,సామాజిక న్యాయం, విద్యాభివృద్ధి కోసం అంబేద్కర్ చేసిన కృషిని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. సామాజిక సేవా కార్యకర్తలు గంగాధర మధుసూదన్, సాతల్ల లక్ష్మణ్, సిరికొండ తిరుపతి, వేల్పుల రాజేష్, మారంపెల్లి రఘు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి నరసాపురం రవీందర్, గొల్లపెల్లి సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనుకుంట్ల లింగారెడ్డి,శంకర్రావుపేట గ్రామ సర్పంచ్ గోలి గంగారెడ్డి, ఉప సర్పంచ్ రంజిత్ రెడ్డి, న్యాయవాది చిర్రా దిలీప్,(వీ ఆర్ ఓ) చెవులమద్ది మల్లేష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చెవులమద్ది రమేష్,మహమ్మద్ నజీర్ పాషా,బిఆర్ ఎస్ పార్టీ యూత్ నాయకులు అవారి చందు,రజక సంఘం అధ్యక్షులు కలకోట సత్యం,వార్డు సభ్యులు చెవులమద్ది లత మల్లేష్, ఎరవేణి రాహుల్,మద్దూరి నవీన్,ఆవుల సాయి,కత్తెర్ల హరీష్,చెవులమద్ది నరసయ్య, చెవుల మద్ది రాజలింగు, జీరిపోతుల కనకయ్య, మండల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ నాయకులకు నమస్కారం పెండెం కట్టయ్య వర్ధంతి ఆహ్వానం

నర్సంపేట అక్టోబర్ 26 ప్రజా తీర్పు ప్రతినిధి



నర్సంపేట పట్టణ మరియు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు నమస్కారం రేపు అనగా మంగళవారం నాడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత స్వాతంత్ర్య సమరయోధుడు కీర్తిశేషులు పెద్దలు పెండెం కట్టయ్య 29వ వర్ధంతి కార్యక్రమాన్ని నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు పెద్దలు మనందరి అభిమాన నాయకుడు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేటలోని పెండెం కట్టయ్య విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉదయం 10:00 గంటలకు నిర్వహించడం జరుగుతుంది కావున, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు, కాంగ్రెస్ పార్టీ అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, పెండెం కటయ్య అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా కోరుకుంటున్నాము.. పంబి వంశీకృష్ణ నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు



నర్సంపేటలో పోలీస్ అమరవీరులకు ఘన నివాళి

విస్డమ్ స్కూల్ విద్యార్థులతో పోలీసుల ర్యాలీ

నర్సంపేట అక్టోబర్ 26 (ప్రజా తీర్పు క్రైమ్ న్యూస్ ప్రతినిధి వెంకట్)

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా నర్సంపేటలో పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విస్డమ్ స్కూల్ విద్యార్థులతో కలిసి పోలీసులు ర్యాలీ నిర్వహించి, అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. నర్సంపేట సీఐ శ్రీనివాస్ , ఎస్ఐ నిహారిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని పోలీస్ అమరవీరుల సేవలను గుర్తుచేశారు. అనంతరం దీపాలు వెలిగించి అమరులైన పోలీసులకు ఘన నివాళులర్పించారు.దేశ రక్షణ, ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసుల త్యాగాలు చిరస్మరణీయమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. విద్యార్థుల్లో దేశభక్తి, పోలీసుల సేవల పట్ల గౌరవం పెంపొందించడమే ఇలాంటి కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. పోలీస్ అమరవీరుల త్యాగస్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని, వారి సేవలను ఎల్లప్పుడూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు.



నర్సంపేట నూతన ఎస్ఐ నిహారికకు పాత్రికేయ మిత్రుల ఘన సన్మానం.

నర్సంపేట అక్టోబర్ 26 (ప్రజా తీర్పు క్రైమ్ ప్రతినిధి వెంకట్)

నర్సంపేట పట్టణ నూతన సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన డి. నిహారికను పాత్రికేయ మిత్రులు జాఫర్, క్రిష్ణ, నరేష్, వెంకన్న రాథోడ్, రవి మరియు సుమన్ లు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నిహారికకు శు భాకాంక్షలు తెలియజేస్తూ, నర్సంపేటలో శాంతిభద్రతల పరిరక్షణకు ఆమె అందించే సేవలు మరింత విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఇటీవల ఎస్ఐల బదిలీల్లో భాగంగా మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించిన నిహారిక నర్సంపేట పట్టణ పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పాత్రికేయ మిత్రులు ఆమెను కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖతో పాటు ప్రజలకు, పాత్రికేయులకు మధ్య సమన్వయం ఎంతో ముఖ్యమని, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందిస్తూ, నర్సంపేటలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని ఆకాంక్షించారు. నూతన ఎస్ఐ నిహారిక నాయకత్వంలో నర్సంపేటలో ప్రజలకు మరింత మెరుగైన పోలీస్ సేవలు అందాలని పాత్రికేయ మిత్రులు ఆకాంక్షించారు.

అగ్నిప్రమాదంలో రెండు దుకాణాలు దగ్ధం

- రూ. 25 లక్షల ఆస్తి నష్టం

బాధితులను పరామర్శించిన డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట అక్టోబర్ 26 ప్రజా తీర్పు ప్రతినిధి



నర్సంపేట లోని అంగడి సెంటర్ నెహ్రూ పార్క్ వద్ద నిన్న జరిగిన షార్ట్ సర్క్యూట్ విషయం తెలుసుకున్న బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సోమవారం ఉదయం ఘటనా స్థలాన్ని సందర్శించి బాధితులను పరామర్శించారు. జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకుని, బాధితులకు ధైర్యం చెప్పారు. అనంతరం సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి, ప్రమాదానికి గల కారణాలపై విచారణ జరిపి, బాధితులకు ప్రభుత్వం నుండి పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. బాధితులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కష్టకాలంలో బాధితులకు బీజేపీ అండగా ఉంటుందని, వారికి న్యాయం జరిగే వరకు తన వంతు సహకారం అందిస్తానని లిడా. గోగుల రాణా రాణా ప్రతాప్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పట్టణ మరియు రూరల్ అధ్యక్షులు గూడూరు సందీప్, తనుగుల అంబేద్కర్, నియోజకవర్గ నాయకులు జూలూరు మనీష్ గౌడ్, జిల్లా ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి వీరన్న, వఇ ఎంపీటీసీ రాజు, సీనియర్ నాయకులు దుగ్యాల సమ్మయ్య, యువ మోర్చా పట్టణ అధ్యక్షులు గోస్కుల సందీప్ యాదవ్, యువ మోర్చా నాయకులు కొంకీస విగ్నేష్ గౌడ్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి సూత్రపు సరిత, ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ సింగ్, కాసుల నాగేంద్రబాబు, చిలువేరు అన్వేష్, రాకేష్,అనిల్, అజీమ్, తరుణ్ సాయి మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

పడిక్కల్ 199.. భారత్-ఏ 488/8

వివాదాస్పద నిర్ణయంతో దేవ్‌దత్ చేజారిన డబుల్ సెంచరీ

పడిక్కల్ 199.. భారత్-ఏ 488/8 టీమిండియా యువ బ్యాటర్ దేవ్‌దత్ పడిక్కల్ (248 బంతుల్లో 24 ఫోర్లు, 3 సిక్స్‌లతో 199) వీరోచిత పోరాటంతో న్యూజిలాండ్-ఏతో అనధికారిక తొలి టెస్టులో భారత్-ఏకు ఆధిక్యం దక్కింది. ద్విశతకానికి ఒక్క పరుగు దూరంలో ఉండగా అంపైర్ వివాదాస్పద నిర్ణయంతో పడిక్కల్ నిరాశతో వెనుదిరగాల్సి వచ్చింది.



టీమిండియా యువ బ్యాటర్ దేవ్‌దత్ పడిక్కల్ (248 బంతుల్లో 24 ఫోర్లు, 3 సిక్స్‌లతో 199) వీరోచిత పోరాటంతో న్యూజిలాండ్-ఏతో అనధికారిక తొలి టెస్టులో భారత్-ఏకు ఆధిక్యం దక్కింది. ద్విశతకానికి ఒక్క పరుగు దూరంలో ఉండగా అంపైర్ వివాదాస్పద నిర్ణయంతో పడిక్కల్ నిరాశతో వెనుదిరగాల్సి వచ్చింది. ఓవర్‌నైట్ స్కోరు 106/2తో మూడో రోజు, సోమవారం క్రీజులోకి వచ్చిన భారత్.. ఆట ముగిసే సమయానికి 488/8 పరుగుల భారీ స్కోరు చేసింది. 89 పరుగుల వ్యక్తిగత స్కోరుతో ఆట ఆరంభించిన పడిక్కల్.. సాయి సుదర్శన్ (91), యశ్ రాథోడ్ (66)తో కలిసి జట్టును పటిష్ట స్థితిలో నిలిపాడు. వాషింగ్టన్ సుందర్ (51 బ్యాటింగ్)తో పాటు ఆకాశ్ దీప్ (0 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. లోయరార్డర్‌లో ఆకిబ్ నబీ (38), అన్షుల్ కాంబోజ్ (23)తో కలిసి వాషింగ్టన్ భారత జట్టును 284 పరుగుల ఆధిక్యంలో నిలిచాడు.



కొడతారా తీన్‌మార్.. నేడు న్యూజిలాండ్‌తో భారత్ మూడో టీ20

- సిరీస్‌పై గురి పెట్టిన అయ్యర్ సేన
- భువనేశ్వర్ కుమార్‌పై ఫోకస్
- మధ్యాహ్నం 12.30 నుంచి సోనీ స్పోర్ట్స్‌లో

న్యూజిలాండ్ టూర్‌లో వరుసగా రెండు అద్భుత విజయాలతో ఖతర్నాక్ ఫామ్‌లో ఉన్న టీమిండియా సిరీస్‌పై గురి పెట్టింది. మంగళవారం జరిగే మూడో పోరులోనూ గెలిచి సిరీస్‌ను మరో రెండు మ్యాచ్‌లు మిగిలి ఉండగానే కైవసం చేసుకునేందుకు సిద్ధమైంది. 2020లో విరాట్ కోహ్లీ సారథ్యంలో న్యూజిలాండ్‌ను వారి సొంతగడ్డపై 5-0తో క్లీన్‌స్వీప్ చేసిన టీమిండియా ఆ తర్వాత 2022-23 పర్యటనలోనూ అజేయంగా నిలిచింది. ఇప్పుడు పేస్ లీడర్ జస్‌ప్రీత్ బుమ్రా, స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా లేకపోయినా తొలి రెండు మ్యాచ్‌ల్లో గెలిచిన శ్రేయస్ అయ్యర్ నేతృత్వంలోని జట్టు అదే రికార్డును కొనసాగించాలని చూస్తోంది. అయితే, వెల్లింగ్టన్‌లోని బేసిన్ రిజర్వ్ మైదానంలో వీచే తీవ్రమైన ఈదురు గాలులు, చల్లటి వాతావరణం భారత క్రికెటర్లకు ప్రధాన పరీక్షగా మారనున్నాయి.

భువీ మెప్పించేనా..

నాలుగేండ్ల సుదీర్ఘ విరామం తర్వాత టీమిండియాలోకి రీఎంట్రీ ఇచ్చిన సీనియర్ పేసర్ భువనేశ్వర్ బౌలింగ్‌పై ఈ మ్యాచ్‌లో అందరి దృష్టి ఉండనుంది. తొలి రెండు మ్యాచ్‌ల్లోనూ నాలుగేసి ఓవర్ల కోటా పూర్తి చేసిన అతను వరుసగా 49, 50 పరుగులు సమర్పించుకొని నిరాశపరిచాడు. అయినా టీమ్ మేనేజ్‌మెంట్‌పై భువీపై నమ్మకం ఉంచింది. వెల్లింగ్టన్ మైదానంలో వీచే క్రాస్-విండ్స్ భువీ స్వింగ్‌కు బాగా అనుకూలిస్తాయని, ఈ వాతావరణంలో అతడు లయ అందుకుంటాడని ఆశిస్తోంది. మరోవైపు, కుడిచేతి వాటం బ్యాటర్లను తన స్వింగ్, యార్కర్లతో ఇబ్బందిపెట్టే అర్ష్‌దీప్‌పైనా ఈ మ్యాచ్‌లో అంచనాలున్నాయి. అయితే, చలిగాలులను, స్వింగ్‌ను ఎదుర్కొంటూ స్ట్రెయిట్ షాట్లు ఆడటం భారత బ్యాటర్లకు సవాల్ కానుంది. ఇషాన్ కిషన్ ఇంకా గాయం నుంచి కోలుకోలేదు. దాంతో, 15 ఏండ్ల వైభవ్ సూర్యవంశీకి మరో చాన్స్ ఖాయమే. గత పోరులో నిర్లక్ష్యంగా ఆడి వికెట్ పారేసుకున్న బీహార్ బుడ్డోడికి ఈ పోరుకు కీలకం కానుంది. మిడిల్ ఆర్డర్ త్రయంతిలక్ , నమన్ ధీర్, నితీశ్ రెడ్డి తొలి రెండు మ్యాచ్‌ల్లో వీరోచిత పోరాటంతో మ్యాచ్‌లను గెలిపించింది.అయితే, ఓపెనర్లు అభిషేక్, శాంసన్‌తో పాటు కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ నుంచి కూడా హెడ్ కోచ్ గంభీర్ మంచి ఇన్నింగ్స్‌లు ఆశిస్తున్నాడు. ప్రత్యర్థి స్పిన్నర్లు సత్తా చాటుతున్న సిరీస్‌లో అక్షర్ పటేల్ బంతితో మెప్పించాల్సిన అవసరం ఉంది.

కివీస్ డీలా..

సిరీస్‌లో నిలవాలంటే ఖచ్చితంగా గెలవాల్సిన ఈ మ్యాచ్‌లో న్యూజిలాండ్ కీలక ఆటగాళ్లు లేకుండా బరిలోకి దిగుతోంది. రాబోయే వన్డే, టెస్టు సిరీస్ కోసం వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా ప్రధాన పేసర్ మాట్ హెన్రీకి మిగతా సిరీస్ నుంచి విశ్రాంతి కల్పించగా.. లోకీ ఫెర్గూసన్ ఈ మ్యాచ్‌కు దూరమయ్యాడు. ఈ ఇద్దరి స్థానంలో ఆడం మిల్నే, జేమీసన్ బౌలింగ్ భారాన్ని మోయనున్నారు. ఇక, గ్లెన్ ఫిలిప్స్ మినహా టాప్ ఆర్డర్ ఫెయిల్ కావడం కూడా న్యూజిలాండ్ యాజమాన్యాన్ని కలవరపెడుతోంది. ఫిన్ అలెన్, టిమ్ సిఫర్ట్, డారిల్ మిచెల్ ఇంకా సరైన ఫామ్‌లోకి రాకపోవడం ఆ జట్టుకు ప్రధాన సమస్యగా మారింది. స్పిన్నర్లు శాంట్నర్, బ్రేస్‌వెల్ నిలకడగా రాణిస్తుండటం ఆతిథ్య జట్టుకు సానుకూలాంశం. అయితే, స్లాగ్‌ఓవర్లలో పేసర్లు నిరాశపరుస్తుండటంతో రెండు మ్యాచ్‌ల్లో మంచి స్కోర్లను కాపాడుకోలేకపోయింది. దీనిపై ఆతిథ్య జట్టు మేనేజ్‌మెంట్ దృష్టిసారించనుంది.



పంజాబ్ 289/6.. రక్షణకు రెండు వికెట్లు హైదరాబాద్‌తో రంజీ పోరు

రంజీ ట్రోఫీ మూడో రౌండ్ మ్యాచ్‌లో హైదరాబాద్ బౌలర్లు తొలి రోజు పెద్దగా ఆకట్టుకోలేకపోయారు. గ్రూప్-బిలో భాగంగా జింఖానా మైదానంలో పంజాబ్‌తో సోమవారం మొదలైన మ్యాచ్‌లో మొదటి రెండు సెషన్లలో ఐదు వికెట్లు పడగొట్టినా.. అదే జోరును కొనసాగించలేకపోయారు. దాంతో పంజాబ్ 90 ఓవర్లలో 289/6తో తొలి రోజు ఆట ముగించింది. ఐపీఎల్ స్టార్ ప్రభ్‌సిమ్రన్ సింగ్ (81), సలీల్ అరోరా (57 బ్యాటింగ్), రమణ్‌దీప్ (52) అర్ధ శతకాలతో సత్తా చాటారు. ప్రస్తుతం అరోరా, ఈమన్ (5 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. పేసర్ రక్షణ్ రెడ్డి (2/53) రెండు వికెట్లతో రాణించాడు. టాస్ నెగ్గి పంజాబ్ బ్యాటింగ్‌కు దిగగా ఆరో ఓవర్లోనే ఓపెనర్ విహాన్ మల్హోత్రా (12)ను ఔట్ చేసిన రక్షణ్ షాకిచ్చాడు. తర్వాత హర్నూర్ సింగ్ (17)ను స్పిన్నర్ తనయ్ కీపర్ క్యాచ్‌తో వెనక్కుపంపాడు. కెప్టెన్ ఉదయ్ శరణ్ (16)ను మరో స్పిన్నర్ అనికేత్ పెవిలియన్ చేర్చడంతో పంజాబ్ 105/3తో నిలిచింది. కానీ, ప్రభ్‌సిమ్రన్ అద్భుతంగా ఆడి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. పుల్ షాట్లు, కవర్ డ్రైవ్స్‌తో బౌండరీలు రాబట్టాడు. అయితే శతకం దిశగా సాగుతున్న అతడిని 45వ ఓవర్లో రక్షణ్ బౌల్డ్ చేయగా.. జషన్‌ప్రీత్ (45) రనౌట్ కావడంతో పంజాబ్ ఓ దశలో 182/5తో డీలా పడింది. కానీ, సలీల్ ఇచ్చిన క్యాచ్‌ను స్లిప్‌లో తన్మయ్ డ్రాప్ చేయడం హైదరాబాద్‌ను దెబ్బతీసింది. ఈ చాన్స్‌ను సద్వినియోగం చేసుకున్న అతను రమణ్‌దీప్‌తో ఆరో వికెట్‌కు కీలకమైన 93 పరుగులు జోడించాడు. ఆట ముగిసే ముందు రమణ్‌దీప్‌ను హైదరాబాద్ కెప్టెన్ సీవీ మిలింద్ బౌల్డ్ చేసినా... తొలి రోజు పంజాబ్‌దే పైచేయి అయింది.



సెమీస్‌కు భారత కబడ్డీ జట్లు

కామన్వెల్త్ కబడ్డీ చాంపియన్‌షిప్‌లో భారత పురుషుల, మహిళల జట్లు సెమీఫైనల్స్‌కు చేరుకున్నాయి. క్వార్టర్స్ పోరులో భారత మహిళల జట్టు 38-10తో నైజీరియాపై అలవోక విజయం సాధించింది. ఆ వెంటనే మెన్స్ టీమ్ సైతం 50-23తో నైజీరియాపైనే విజయదుందుభి మోగించి సెమీస్ బెర్తును ఖాయం చేసుకుంది. సెమీస్‌లో పురుషుల జట్టు మంగళవారం టాంజానియాతో తలపడనుంది.

డిసెంబర్ 16న ఐపీఎల్ మినీ వేలం



ఢిల్లీ : ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2027 సీజన్‌కు గాను నిర్వహించనున్న మినీ వేలం డిసెంబర్ 16న జరుగనుంది. 2022 తర్వాత భారత్‌లో జరుగబోయే ఐపీఎల్ వేలానికి గోవా ఆతిథ్యమివ్వనున్న సంగతి తెలిసిందే. మినీ వేలం జరిగే రోజునే భారత్, శ్రీలంక జట్లు బెంగళూరు వేదికగా రెండో వన్డే ఆడనున్నాయి. కాగా, ఆటగాళ్ల రిటెన్షన్‌కు సంబంధించి నవంబర్ 15ను తుది గడువుగా నిర్ణయించిన విషయం విదితమే.

ఫీల్‌గుడ్ లవ్‌స్టోరీ



సుచిత్, అదితి త్రిపాఠి జంటగా నటిస్తున్న చిత్రం 'ఫీల్ గుడ్'. దయానంద్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని విశ్వరూప ఫిల్మ్స్ పతాకంపై సుచిత్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా నుంచి ఇటీవల 'మమ్మా మియా' అనే గీతాన్ని విడుదల చేశారు. ప్రేమలోని సరదాలు, ఉత్సాహాన్ని ప్రతిబింబిస్తూ ఈ పాటను రూపొందించారు. నేటి యువత మెచ్చే రొమాంటిక్ ఎంటర్‌టైనర్ ఇదని, త్వరలో విడుదల చేస్తామని మేకర్స్ తెలిపారు. రావూరి ప్రియాంక, లిఖిత్, రణధీర్ వాసుదేవ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: శాండిల్య పిసపాటి, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: దయానంద్.

నిత్యారెడ్డి స్పెషల్‌డ్యూటీ

అగ్ర కథానాయిక సాయిపల్లవి తొలిసారి పోలీస్ పాత్రలో కనిపించనుంది. సహజమైన నటనతో ప్రేక్షకుల్ని మెప్పించే ఆమె ఖాకీ డ్రెస్‌లో సందడి చేసేందుకు సిద్ధమవుతున్నది. ధనుష్ కథానాయకుడిగా నటిస్తున్న 'ఓం' సినిమాలో సాయిపల్లవి పోలీస్ అధికారి నిత్యారెడ్డి పాత్రను పోషిస్తున్నది. సోమవారం 'స్పెషల్ డ్యూటీ' పేరుతో ఆమె ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.'అమరన్' ఫేం రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ యాక్షన్ డ్రామా నవంబర్ 20న ప్రేక్షకుల ముందుకురానుంది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాల్ని పెంచాయి. మమ్ముట్టి, సాయిపల్లవి, శ్రీలీల, నసీరుద్దీన్‌షా తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సాయి అభ్యంకర్ సంగీతాన్నందిస్తున్నారు. ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల ముందుకురానుంది.



రెడ్ డ్రెస్‌లో మెరిసిపోతోన్న ది రాజాసాబ్ బ్యూటీ మాళవిక..

ది రాజాసాబ్ బ్యూటీ మాళవిక మోహనన్ రెడ్ డ్రెస్‌లో మెరిసింది. ఈ ఫోటోల్లో మరింత గ్లామరస్‌గా కనిపించింది. వీటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో నెట్టింట వైరలవుతున్నాయి.



Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020